శ్రీరస్తు.

=(*)=

శ్రీమన్నృసింహభక్తాగ్రగణ్యుండైన

బాడీచర్లసుబ్బకవిచే

సకలజనాహ్లాదకరంబుగా

రచియింపంబడిన

# ప్రహ్లాదనాటకము.

ఇది

అచ్చటచ్చట గథాపరిజనంబులకు విశదంబుగా

తెలియుటకై జేయబడిన

వచనంబులతో బరిష్కరింపఁబడి.

చెన్నపట్నం కాశెట్టివీధి అనేకోపు వెంకటాచలయ్య

సందులో డోరు నెంబరు (౮) గల ఇంటిలో వసించు

భువనగిరి-వెంకట్రాఘవులుశెట్టి

కంపినివారిచే.

పమ్మి అరుణాచలశెట్టివారి

స్వకీయ,

శ్రీవెంకటేశ్వరముద్రాక్షర

శాలయందు.

ముద్రింపఁబడితిమి.

1896

శ్రీరస్తు.

# ప్రహ్లాదనాటకము.

## ఆనందభైరవిరాగము.

### ఇష్టదేవతాప్రార్థన.

ఉ॥ శ్రీకరమూర్తివై సకలజీవుల పాలనసేయు మాధవా। నీకథలుగ్గడించుటకు నిశ్చలచిత్తుడనై భజింతును। శ్లోకవివేకయుక్తజన శోభితవాక్కులు పల్కుమాకు లావం। నాకునొసంగి ప్రోవుమర నాయకి శ్రీగరుడాచలేశ్వరా॥

దరువు-నాటరాగం- జంపెతాళము.

జయ శ్రీరమాలోల జయ భవ్యగుణశీల జయ భక్తపరిపాల జయ కనకచేలా- జయ సుందరాకార జయ మందరోద్ధార జయ నిగమసంచార జయ మేరుధీరా - జయ సరసగంభీర జయ రాజపరివార జయ దుష్టసంహార జయ శుభాకారా - జయ ధన.జయ పతి జయ మానిసంరక్ష జయ నిశాచరశిక్ష జయ రమావక్షా- జయ నిజారాధ్యక జయ పుణ్యజనమోక్ష జయ పుండరీకాక్ష జయ శుభాపేక్షా - జయ దాసజనపోష జయ నృకేసరివేష జయ నిరాకృతదోష జయ మంజుభాషా జయ సజ్జనోల్లాస జయ సత్యపద్మాక్ష జయ ఖగాచలవాస జయ శ్రీనివాస॥

శ్లో॥ జ్ఞానానందమయం దేవం నిర్మలస్ఫటికాకృతిం।
ఆధారం సర్వవిద్యానాం హయగ్రీవ ముపాస్మహే॥

క॥ జ్ఞానానందమయాత్ముని। జ్ఞానాధికమౌనివేద్యు ఘనతరకాయున్। మానితవిద్యావత్ముని। మానసమున తురగవక్త్రు మరి సేవింతున్॥

క॥ విఘ్నాచలదంభోళిని। విఘ్నోరగనాశనైకపవనాత్మజునిన్। విఘ్నేభశమనహరి యగు। విఘ్నేశుని సన్నుతింతు వేడుకలలరన్॥

ఉ॥ శ్రీరఘురామునిన్ రవిని శ్రీశితికంఠుని చెన్నరాయునిం। కూరిమి ప్రార్థింతు గుహుని గౌరి పాలుని సీరభద్రునిం। భూరికవి ప్రముఖంబవన పుత్రుని పద్మజు గాధినిన్ సిరిన్। కోరిగణేశునిన్ విబుధ కంజరుల్ బూజగొల్చి యయ్యెదన్॥

ద్విపద॥ శ్రీమద్గజేశుని శ్రితదయాకరుని- బాలసరూపుని వనజలోచనుని- వేమారు ప్రార్థించి వేడుకతోనానంద - నామనంబునను ధ్యానంబు గావించి-కను దాసన[illegible]కలికి పూబంతి - కమనీయఫణిపతికంకణ పాణి - వాణిసుశ్రో

ణివాంఛతో నెంచి - రాణించు ముల్లోకరక్షకులయిన । హరిహరబ్రహ్మాదుల
కుభక్తి మ్రొక్కి । యిరవొందశ్రీయుడయినయిందీవరాక్షు । చరణపంకజము
లజాలనుతించి-శరధిపుత్రికిశిరస్సాష్టాంగవంద - నముభక్తిగావించినంతవరం
బు-కమలీయమునగుబ్రోచుకాంతనుబొగడి- యంజనీపుత్రునకంజలిజేసి-మంజుల
శబ్దసమానభావముల - వేదశాస్త్రపురాణవిఖ్యాతులయిన - యాదికవివ్యా
సులనుసన్నుతిగ - బ్రార్థించి సుమతులనుప్రస్తుతిజేసి- సూత్రధారుల్యాసమహా
మునులకుమ్రొక్కి- కాళిదాసాదిసత్కవికావ్యరచన- పాళినిసేవించిప్రౌఢులై
నట్టి - నన్నయభట్టుతిక్కనసోమయాజి-సన్నుతికెక్కినసత్కవీంద్రులకు-విన
యంబుతో మ్రొక్కి-వేడ్కసద్గురుని - యనుమతివడసిఖగాద్రీశుకరుణ- పరమ
పావనమైనప్రహ్లాదుకథయు - విరచింపదొడగెదవ్విధమెట్టిదనిన॥

శ్లో॥ మణినావలయంవలయేనమణిమణినావలయేనవిభాతికరః। కవి
నావచవిభుర్విభునావచకవి। కవినావిభునావచవిభాతిసభా। విద్వాంసఃకవయోభ
ట్టా గాయకాఃపరిహాసకః । యితిహాసపురాణానిసభాసప్తాంగలక్షణా॥ ❋

క॥ మాధవుచరిత్రంబులు। శోధింపుచువేదశాస్త్రసుజ్ఞానమహా । మే
ధకవిగానపండిత । సాధుజనావళులుగల్గుసభలనుతింతున్॥ ❋

క॥ ఉరుసంపత్కీర్తివిభవము । వరగుణమునుఖ్యాతినిత్యవైభవశుభ
ముల్ । కరుణించిగరుడగిరిహరి। పరగసభాపతికినిచ్చిపాలనజేయున్॥

క॥ ప్రమదంబునసేనరులకు। క్రమమునవణిజాంపభుక్తికై వారితప్రక్షీ
ణమజేసిబ్రోవుమిష్టదు కమలాసనురాణివాణిఘననిభవేణీ। ❋

ఉ॥ వారిజనాభసేనాలవణ్ణనజేయుదరిద్రరూపమా। వార్ధిమీరత
ద్గురితవార్ధినమించినవాగ్మినైననే। కోరిభజింతుమోదమునకొంమనివాంఛఫ
లంబొసంగవే । నారదమౌనివంద్యసురనాయకశ్రీగరుడాచలేశ్వరా॥

ద్వి ॥ శ్రీమన్నృసింహునిసేవించిమ్రొక్కి - సామజవరదశావతారం
బు- లందుశ్రీవరహరినరవతారమునను-పొందుగాప్రహ్లాదుపోషించునట్టి-కథ
యక్షగానంబుగారచియించ - మధురమైనట్టిబొమ్మనపోతరాజ్య - పద్యంబు
లొకకొన్నిపాటిగాగలిపి । సృష్టకథరచియింపదలచి । ఇలవైశ్యవరనం
దవరకులోద్భవుడు । గౌనకౌనికపుణ్యగోత్రసంభవుడు। బొడిచలక్ష్మ్యబ్ధి
పూర్ణచంద్రుండు । కడువేడ్కగాసుబ్బకవియుప్రహ్లాదు। మహిమలునెన్న
గామదినుత్సహించి। సహజలక్షణములుజాలగానిల్పి। గరుడాద్రియనుమంత్ర
ఘటియించికృతిగా । విరచింపదొడగెనవ్విధమెట్టిదనిన॥

కథాప్రారంభము.

ద్విపద॥ శ్రీరమాదేవుడాశ్రితరక్షకుండు - కారుణ్యసింధుండుకంబుకం

రుండు - నారదమౌనిగానాధికప్రియుండు - వారిజాక్షుడుభక్తవరదుండు వెడలి -
వైకుంఠపురినిజవనితనుగూడి - సరసోక్తిమరుకేళిసలుపదలంచి - కరమొప్పవా
కిటకాదలివారి - రావించియుటకు నెప్పరిదరాకుండ లేవకుండుదటంచు లీలగా
బలికి - సరసకేళీవిలాసముతోడనుండు - తరిధాతృమానసతనయులైవెలయు
సనకసనందనుల్ సంచాలలీల - చనుదెంచిగృహమందు చొను వేళ ద్వార - పాలకు
లటుపారిపరికించిచూచి - బాలులనిలుడనిపలికి - గావారు - శపియింపదలచిన
శౌరియేతెంచి - శపితమనసులై కుంభినిలోన - దనుజులైజన్మించి తగమూడు
యుగము - లనుశత్రులయియుండి యీటమీదమరలజయవిజయులవుదురజనం
డనిపలికి - భయమందిదితికిని బాలులైపుట్టి - ముల్లోకముల గెల్చిముక్కంటిదల
చి - బల్లిదులై జనబాధలొనర్ప - శిక్షింపనూరకిశేషుడయి శౌరి - యక్షీణబలు
హిరణ్యాక్షునిజంప - కడిమిమైహైరణ్యకశ్యపుడంత - జడుడనితనయునిచా
లబాధింప - పరమభక్తుండగు ప్రహ్లాదుడెలమి - హరినామమేగతి యనివచి
యింప - నుకుకస్తంభంబుననుగ్రుడైవెడలి - రక్కసునిజిక్కించిరియమునన్నహ
రి - యవతారుడగుచుప్రహ్లాదురక్షించె - భువనమోహనమైనపుణ్యచారిత్ర -
మిరవొందజెప్పెదనదియెట్టిదనిన - రాక్షసేశ్వరుడు హైరణ్యకశ్యపుడు - య
క్షచారణసిద్ధసప్పలల్గొల్వ - కొల్వుకూటంబున గూర్చుండవచ్చె - తెలమి
యు దెలసియోంనిచ్చరంవిల్ల - నట్టహాసముతోడనమరులుబెదర - కట్టికవాడొచ్చు
క్రమమెట్టిదనిన॥ కట్టికవాడొచ్చుట - దరువు - రూపకతాళము -

ఘట్టిగను హైరణ్యకశిపునిసన్నిధికి - కట్టికవాడొచ్చెను ఘనతరముగా
నం - దిట్టముగ అసురులనుదీకరించి గెలిచినట్టి కట్టికవాడొచ్చెను ఘనతరముగా
~~పట్టునా~~ గరుడాద్రిపతివైరికొల్వునకు కట్టికవాడొచ్చెను ఘనతరముగా॥

పంతువరాళి - దరువు - ఆటతాళము.

కట్టికవాడొచ్చెను మదాంధుడై కట్టికవాడొచ్చెను - కట్టికవాడొ
ఘనతరముగాను దండ్డుకట్టులాడక త్తికరమునబట్టుక - వారపాగజుట్టివన్నెవ
స్త్రముగట్టి కోరమీసముదిద్దుకొంటూగంభీరుడై । కట్టి॥ చంకలోపలపకిరిజిం
కచమజాము బెట్టిపొంకాముగా హేమకంకణములు మోగ్రియ - పరమపావనమై
నబిరుదుగలిగినశ్రీగరుడాద్రీశునిస్మరణసేయుచు వేడుక॥ కట్టి॥

హిరణ్యకశిపు - మహారాజుసభకువచ్చుట - భైరవి

ద్విపద॥ శ్రీసౌఖ్యమొప్పంగ చిత్రవైఖరులు - భాసురమణిమయంబగు కిరీ
టంబు - శిరమునధరియించి చెలువలరంగ - కరములుదంగగీతుగంథంబుదిద్ది - మె
చ్చగా అక్షతల్ మేథ్యానిబెట్టి - పచ్చలునవరత్నప్రభలుచెన్నొందు - హారముల్
మెల్చంద్రహారముల్ దాల్చి నానాటకుఝుంఝుణశబ్దములుప్పేటుక - పదయుగ్మము

లయందుభాసురంబుగను- పదిలంబుమీరగా బలుకుచునుండ- సన్నంపుబంగా రుసరిగెపచ్చడము-యున్నతంబుగదాల్చియుభయపార్శ్వములఁ - కరమునవ రత్నకంకణములు వెలుంగ- యిరవొందఘణఘణయనిపలుకుచుండ- నవరత్నసిం హాసనముమీదికప్పుడు-దివిజశత్రుఁడువచ్చి తెగువతోనిలిచె॥

హిరణ్యకశిపునివచనముదరువు-త్రిపుట-సావేరి-

శ్రీమహాసంపత్కళాదిస్తోమమైచెన్నొందుధాత్రిని - హేమకశ్యపుఁడ నుచు వేడ్కవెలసియతఁడనేను - అష్టదిక్పాలకులనెల్లనుయమరులనుచెర బెట్టి వారలకష్టపెట్టిమదబలంచినఘనుడనేను - కిన్నరామరసిద్ధచారణఖేచరోరగ సతులునిత్యముసన్నుతింప - కుశాలుజెందినసరసుడేనుదీక్షచే దపమాచరించి సుదీక్షితంబుగధాతచేవరమీక్షితినిగైకొనిన జగదాధ్యక్షుడేఁగాన - వాడై యుల్లముంగిలివాసిమీనకమఠ - వరాహుడైవాసికెక్కినఖగగిరీశునివైరినేను॥

ద్విపద॥ వినరయ్యజనులార వేడుకలలర - ఘనుడైనహైరణ్యకశిపునిమ హిమ-ప్రఖ్యాతినిదితికశ్యపప్రజాపతికి - సుతుడనైజనియించిసురలసాధించి - ప రమేష్ఠిగూర్చితపంబాచరించి- వరములుగైకొనివరశక్తిమెరయ - నమరావతి నాథుడగుపురందరుని - సమరంబులోగెల్చియయ్యనపుడు- తేజోవతీపురీదేవు నిగెల్చి - తేజర్ల్లితిమహాతెగువతోమతను - శమనపురీశునిచాలబాధింప- శ్రమ నొందిశరణన్నసెలవిచ్చివిడిచి - నైరుతిగర్వంబణచివేగమున - ధీరతపశ్చిమ దిశకేగుదెంచి వరుణునిమర్దించివాయువుగొట్టి - శరణార్థిజేసితిచాలకుబేరు ఈశాన్యమునకేగియిందుశేఖరుని-గాసిగావించకకరుణచేవిడచి- యష్టదిక్కు లనునాయాజ్ఞతోనిలిపి-యిష్టఫలంబులుయేవేళనొసగి - మొనసినగ్రహముల కును జెప్పి-పనిబూనిద్వాదశభాస్కరులనోర్చి • రుద్రులనాయాజ్ఞనాచరించిమా గు ల-త్తుద్రమానసులైనసురసిద్ధసాధ్య - పన్నగయక్షాదిపత్నులచేత- కిన్నరగు హ్యకఖేచరమానిసి- వరులచేనరులచేవానరపతుల - చెరలాడుమృగములచేత నానైన- రేమైనబగలైనగృహమునబైట- నాయుధములనైనవనిలోపలను నగణితంబుగనుశస్త్రాళిచేనైన - చావులేకుండగాసరేసిజాసనుని- చేవరంబు లుగొంటిక్షితిజనుల్బెదర- గావునభువనముల్గలపంగవలయు- వేవేగమంత్రు లబిలుపించరయ్య॥ వ॥ వినరోయిసభికులారామాప్రతాపంబెటువంటిదనిన కశ్యపప్రజాపతికత్యంతప్రియకాంతయైనదితియనుకాంతకు అగ్రకుమారుం డనైననేచుసృష్టికర్తయయిన చతుర్ముఖబ్రహ్మనుగూర్చి తపస్సుచేసి అమ రావతి పట్టణమునకుబోయి యింద్రునిజయించి తేజోవతిపట్టణానికిపోయియగ్ న్నిదేవునిజయించిశమనపురీపట్టణమునకుపోయి యమునిజయించి లాత్సాదతిప ట్నానికిపోయినైరుతునిజయించి సిద్ధావతీపట్నానికిపోయి వరుణునిజయించి

అంజనావతీ పట్నానికిపోయి వాయువుజయించి అలకావతీపట్నానికిపోయి కుబేరునిజయించి కైలాసమునకుబోయి శంకరుని కరుణచేపడిచి అష్టదిక్పాలకులునవగ్రహములు నేకాదశరుద్రులు ద్వాదశాదిత్యులుచతుర్దశభువనములులోగలవీరప్రతాపశాలురజయించి దేవతలచేత చావులేకుండా పక్షులచేతమృగములచేత చావులేకుండా నరులచేవానరులచే చావులేకుండాఆయుధాలచెచావులేకుండా రాత్రిచావులేకుండా పగటిచావులేకుండా యింటిలో చావులేకుండా వెలుపటచావులేకుండా త్రిలోకాధీశ్వరుడనై ఖ్యాతినడసి [illegible] సంహాసాన్నిధ్యమునకు నాలుగుమంత్రియైన చంపకాసురుని చెలిమికాసురుని అంధకాసురుని సోమకాసురుని వీరిని అతిత్వరితంబుగా పిలుచుకరారావోరికటికాఆలాగేపిలుచుకవచ్చెద స్వామిదానవేంద్రా॥

మంత్రులువచ్చుట. దరువు- మధ్యమావతి- ఆదితాళము.

యింపుసొంపుమెంపుమీర। హైరణ్యకశిపునిమంత్రి॥ చంపకాసురుడువచ్చె చంపకకుసుమమాలికజార ॥ సోమశేఖరుని పూజనేమముమీరగజేసిసోమకాసురుడువచ్చె పూర్ణసోముని దైవదరికివెలుంగుచు ॥ చలమునదిపెజాలబట్టి సంగరమునగెలిచినట్టిచెలిమికాసురుడువచ్చెచెన్నుమీరసభలుజూడ ॥ అందముగానందముగా హరనామములు తోభిల్లగనందరు వెరగందిచూడ నంధకాసురుడువచ్చె॥ భాసురముగనగరుడాద్రివాసునివైరినిగొల్వ- భాసితముఖమునపరహాసముమెంపొందగాను మంత్రులవచనము.

క॥జయజయదనుజకులోత్తమ జగజ్జయగంభీరహృదయజయనగధీరా
జయజయసుశీలధీయ ।జయజయహైరణ్యకశిపజయజయస్వామీ॥

దరువు- ఆదితాళము.

దండాముదండాము దైత్యకొండా । దనుజేంద్రపుండరీకదళ [illegible] నభండానప్రియనీకు॥ దం॥ చండప్రచండసారవిందనందరామదకందరవనపురందరమదనాననీకు॥ దం॥ రాక్షసకులాధ్యక్షయక్షసంరక్షదిగిజాక్ష। కుజనశిక్షవారాక్షసేశ్వరనీకు॥దం॥ గరుడాద్రివాసునికైరికడలిగంభీరా। సరసజాభాదివైరివారపూజావిధానానికి॥దం॥

గీ॥కటికవానిచెతకడువేగమునమమ్ము । పిలువనంపినకార్యార్థమేమి।ఆసతీయవలయునఖిలేంద్రహైరణ్యకస్యపేంద్రసాంద్రకరుణమీరా॥

వ॥ మమ్ముపిలువనంపినకార్యార్థమేమో జెప్పవయ్యాదానవేంద్రా॥

హైరణ్యకశిపునివచనము- జంపెతాళము.

వినమొప్పమంత్రిశేఖరులార దేవతలు పరగనాచరలోన బాగయున్నారా। అష్టదిక్పాలకులుఅధికప్రసంగములుజేష్టలెల్లనుమాని [illegible] యున్నా

రా॥ క్రమముతో మతనవగ్రహములును నాయాజ్ఞలో భ్రమలెల్ల విడిచి సంభ్ర
మతను న్నారా । ఫణులెత్తియాడక సంఘటిసమూహంబెల్ల అణగియుండురోలే
రోయాసియున్నారా ॥ గరుడాద్రినిలయుని నెకరిడనై కన్నులసంపరికింపుచు
న్నారభయమిరిత లేక॥

వ॥ వినరోయి మంత్రిశేఖరులారా గరుడగంధర్వయక్షవిద్యాధరామ
ర నాగముఖ్యులు మొదలయినవారు నాయాజ్ఞలో వున్నారా యేమయ్యా॥

మంత్రుల వచనము.

క॥ దేవా హిరణ్యకశ్యప నీవిచ్చిన యాజ్ఞ విడిచి నాటుపోవచ్చునే। పోవ
గతావే దేరికి భూవర మీయాజ్ఞతో క్రీడపుడమిలోనెల్లన్

వ॥ వినవయ్యా స్వామి దానవేంద్రా గరుడగంధర్వయక్షవిద్యాధరా
సుర నాగముఖ్యులున్ను యేకాదశరుద్రులున్ను మహారాజులున్ను ద్వాద
శాదిత్యులున్ను హాహాహూహ్వాదివిహరణశూరులున్ను మీయాజ్ఞలోనే వున్నార
య్యా స్వామి దానవేంద్రా॥

హిరణ్యకశిపుని వచనము.

గీ॥ వినరకటికవాడనీవలయిప్పుడు । రంభయూర్వశీ మొదలయిన
రాజముఖుల । సపురమింగవారల నాట్యమహిమ । విశ్రమము జేయవలె
వేగబిలువనంపు.

వ॥ వినరా హరి కట్టికవాడా యీసభాయందున రంభ యూర్వశి మే
నకాద్య ప్సరసలను పిలుచుకొనిరారా యోరీ అలాగే పిలుచుకొని వస్తానయ్యా స్వా
మి దానవేంద్రా॥

రంభవూర్వశులువచ్చుట-ప్పుడు- శంకరాభరణము.

శ్రీమించరవికెమేల్ చీరధరించి-సొమ్ము నిమించినసు-దరాస్యమున ॥
పొంకమాక్షుంకుమబొట్టుగిలించి। పంకజాక్షులకెల్ల భాసురంబుగను- కాటుక
దీర్చిబలుహాళులు చెవొప్పొంద - నీల్మైన [illegible] - [illegible]లలాటము
తాళింపకలీమ- కంపనిరెకొందికొప్పు [illegible] - [illegible] జయాన చకిని
మద్దుచాన- భుజగేంద్రవేనీ [illegible] - [illegible] గనకాదియు
ర్వరలు- [illegible] - [illegible] ను జేసు సన్నిధికి
[illegible] పేటుగ [illegible]॥

దరువు- ఆటతాళము- రేసుప్రిరాగము.

రంభవూర్వశులతెంచిరి [illegible] రంభవూర్వశులతెంచిరి-
[illegible] మంచిగ పైజ్రంభిం [illegible] ములలర [illegible]॥ మే
లు [illegible] ముల [illegible] - [illegible] మేలనుచునుదిశ్యా

లులుమెచ్చికసకాలుజే దగా॥ రంభ॥౧॥ మందహాసముతోడనుజన-బృందమం దరుచూడనం చెలుమువ్వలట్లందముగా - పదమందులక్ష్యములానందము చెందగ రం॥ ౨॥ క్షుద్రదైత్యుని చెంత-భళి రెభద్ర నాట్యము లెంత-నిద్రభోజన ములెల్ల విడిచిగరుడాద్రివల్లభునిముద్రధరించి॥రం॥౩॥

దరువు అటతాళము-ముఖారి

చూడదానవరాజచూడు- పోడిమిమీరనేడు- వేడుకభరతశాస్త్రోధిచిత్ర భిరయజాడబనాట్యములాడేవిభవము॥చూ॥ ౧

నిండినవేడుకనెలకొనిముప్పదిరెండురాగములనిండుపాటలను॥చూ॥ ౨

దాక్షైనమూతవపోషిగులకుదానేరిచినట్టియానేరువులెల్లను॥చూ॥ ౩

హారుడునివిథాతయునమరులుమేలనగరుడగిరీశునిఘనముగవిద్యలు॥చూ॥ ౪

దరువు- ఆదితాళము -నాదనామక్రియరాగము.

దానవేంద్రదయాసాంద్రదానవేంద్ర - దానవేంద్రవరధర్మశిఖా మణి-మానకనినుపలుమారుబాగజేము॥దా॥

మండితహాటకమణిమయభూషణచండవిక్రమాఖండలమర్దన॥దా॥ ౨

చతురాస్యునిచెహితవృగవరములుక్షితిలోపడసినతతోల్లసముగ॥దా॥ ౩

నీకుసాటిగలనిపుణులుగలరేలోకములోజగదేకుండవైతగు॥దా॥ ౪

గరుడగిరీశునికంటెబలుడనిబరిగీతివిలలోభద్రముగాగను॥దా॥ ౫

హిరణ్యకశిపునివచనము.

క॥అంతటవారలగనిబలె। సంతసమునునాట్యపటిమచాలుకమాకుక్ష సంతోషముమీరాకను।శాంతమణులాలయిుండ్లకడకుంజనిరె॥

వ॥వినండేహోభామలారా మీనాట్యంబుజూచిచాలా సంతోషమాయె మీగృహంబులకుమీరుపొండే భామలారా॥ ద్విపద-సావేరిరాగం.

మంత్రిశేఖరులార మనవంశజులకు , మంత్రతంత్రపురాదమర్మంబులెల్ల। తెలియగావలయునుదివిజులబట్టి । పలుమారుహింసించిబలభేదినైన । ఇంద్రునిగొనితెచ్చిహింసగావించి । చంద్రసూర్యాదులచలనంబొనర్చి గోభానురులబట్టిగొట్టియుకమల । నాభునీదివులమైయానందినంబులును । నిండినవేడుకనివుడుమనచిన్న। తనయుడౌప్రహ్లాదుతక్షణంబునను। పనుపొందనిచటికిబిలుపింపరయ్య॥ వ॥ వినరయ్యా మంత్రిశేఖరులారా మనదనుజకులాచారంబైనవిద్యాభ్యాసాలుండైన ప్రహ్లాదునికి చదివింపవలయును యీక్షణమందేపిలుపించురయ్యామంత్రిశేఖరులారా॥

అలాగైపిలుచుకవచ్చెనుస్వామీ-ప్రహ్లాదుడువచ్చుట.

ద్విప॥ తిరుమణియునుం చిచిత్రపుచూణిజ మెలయ- కరమధికతోడముఖం

బునదీర్చి- చంద్రకావిరుమాలశిరమునజుట్టి - చంద్రహారము మెడకేలువొప్ప
దాల్చి- రాణించువజ్రాలరవలకెంపులను- మాణిక్యమణులనమరియుండునట్టి
కనకకంకణములుఘనముగా మెరయ - పంకేరుహసమానపదములమంచి-మం
జీరములును వేమారుశోభిల్ల- మంజులభాషలమధురామృతంబు - ధారలువర్షిం
పఁదై వేషశౌరి - నారాయణాజగన్నాధవైకుంఠ - వాసాహరే శ్రీనివాసాయ
టంచు- భాసురంబుగ తెరవ ప్రహ్లాదు వెడలే॥ దరువు-రూపక తాళము.

చంద్రకావిపుట్టము జుట్టుకొని ప్రహ్లాదుడపుడు - చంద్రాయుధము చేత
బట్టుకొని॥ ౧॥ తిరుమణిశ్రీచూర్ణము మెరయ ముఖమున దీర్చి హరినృసింహశౌ
రియనుచు చలువధోవతిగట్టుకొని వేడ్కగ మెడను - తులసివనమాలికలబూని
గరుడగిరివాసునకు మ్రొక్కి- శిఖనురత్నధరితమగుతురాయి చెక్కి॥

దరువు-అట తాళము-యదుకులకాంభోజి రాగము.

వచ్చె ముచ్చటలూర హెచ్చుగ ప్రహ్లాదుడు- హెచ్చుగ సఖులు వెంట హె
చ్చరింపుచు గొల్వగా॥ వ॥ ౧॥ పచ్చాలవజ్రాలమణులు-భాసిల్లుకంకణములు
నిచ్చరంజిల్లగ| హస్తనీరజములు శోభిల్ల॥వ॥ ౨॥ ఘల్లుఘల్లుమని కాళ్లగజ్జెలందె
లు మ్రోయ సల్లలితమైన మధురసములొలుక-పలుక-ల॥వ॥ ౩॥ భాసురమైనగ
రుడాద్రివాసునకు మ్రొక్కు-చుదరహాసము పెంపొంద । జధదొల్లాసుడైతండ్రి
సన్నిధికి॥వ॥౪॥ ప్రహ్లాదుని వచనము- దరువు- అట తాళము.

శ్రీనివాసుని సేవించరయ్యా వో జనులార। శ్రీనివాసుని సేవించరయ్యా ।
మానసమున హరిధ్యానంబును సే। మమున శోయబాహు మానముగల్గును। శ్రీ॥
౧॥ మానితముగ మదిపూజ జెసి। మదకామక్రోధములు మాని। మదనుని వేరు జేసి
పూని భక్తజనపోషకుడై హరి। గానమద్భుతమునందును ॥శ్రీ॥ ౨॥ మించి
నభక్తినీరుగాంచి వరదుని మది నెంచి। ఘనమైన మేలుగాంచి। పంచవాయు
వులునట్టి దుష్టప్రపంచమార్గమున పట్టుబడక॥ శ్రీ॥ ౩॥ కరుణాసముద్రుడై
యున్న గంభీరముగను । సరసిజాసనుని వేటుక గన్న పరమపురుషుడిలపరంధా
ముడగు గరుడగిరీశుని కరుణగలుగుటకు॥శ్రీ॥ ౪॥

అజీవో చోపుదారీ సాహెబు। అమారే రాజాకే నేజాకుం। తుమారే బేటా
ప్రహ్లాద। అయాకరకుంబో లోజీకట్టికా । అరెకట్టికా । అమ చేదాన వేంద్రా॥
సన్నిధానై చెజావ్రారే। తుమ్మ చెలెంకాకుమారకంఠిరవ ప్రహ్లాద అలాఅహే
మహ్లూసీసాంగ రెఅరెకట్టికా। అడాకట్టికా। నావందవా తెక ధానవేంద్రవ
కడె శొల్లుట్టువాడా॥ అడాకట్టికా॥

యలాకట్టికా నంవుతందె యాదం తాదాన వేంద్రనసన్నిధానకే-
హెబాగినన్నికుమారకంఠిరవ నాదంత్యా ప్రహ్లాదనుటంచు యత్తానంత హే

హి॥ కట్టికా ఓవరా హోరికట్టికవాడా మాతండ్రియైనదానవేంద్రుని సన్నిధానమునకు పోలు నీకుమారుండైన ప్రహ్లాదుండు వచ్చినాడని చెప్పరా హోరికట్టికా అలాగే చెప్పెదనయ్యా స్వామి ప్రహ్లాదా॥ కట్టికవాని వచనము.

ఓ హో స్వామి దానవేంద్రా నీ ముద్దుకుమారుండైన ప్రహ్లాదుండు వచ్చినాడయ్యా స్వామీ దానవేంద్రా. హిరణ్యకశిపుని వచనము.

క॥ రారా దనుజశిఖామణి| రారా చిన్నారిబాల రారా శీలా| రారా ముద్దుల గుఱ్ఱడా| రారా ప్రహ్లాదతనయ రారా విజయా॥ ప్రహ్లాదుని వచనము.

క॥ వచ్చితి దీనస్థితికిం | హెచ్చుగ నను పిల్వనంపనేమి నెపంబో| ముచ్చటలారగ నాకున్| హెచ్చుగ తెలుపవయ్య వచ్చితి దనుజనాథా॥

వ॥ నను పిలువంపించిన కార్యార్థమేమో తెలుపవయ్యా దానవేంద్రా.

హిరణ్యకశిపుని వచనము.

శ్లో॥ విద్యానామ నరస్య రూపమధికం ప్రచ్ఛన్నగుప్తం ధనం| విద్యా భోగకరీ యశస్సుఖకరీ విద్యా గురూణాం గురుః | విద్యా బంధుజనో విదేశగమనే విద్యా పరా దేవతా| విద్యా రాజసు పూజ్యతే న హి ధనం విద్యావిహీనః పశుః॥

క॥ చదవనివాడజ్ఞుండగు| చదివిన సదసద్వివేకచతురత గల్గున్ | చదవగవలయును జనులకు| చదివించెద నార్యులొద్ద చదువుము తండ్రీ॥

వ॥ చదువకు నేనిను త్వర్తపైకి పిలువంచినాను చదువుకో గాను మారా.

ప్రహ్లాదుని వచనము- అలాగె చదువుకొనెదనయ్యా దానవేంద్రా.

హిరణ్యకశిపుని వ॥ క॥ వినరా కట్టికవాడా| పెనుపొందగ శుక్రసుతుని పిలుచుక రారా| ఘనముగ మన ప్రహ్లాదుని| చదువుదువగ వ్రేయించెద చతురత మెరయన్॥

వ॥ ఓరీ కట్టికవాడా మా బాలుండైన ప్రహ్లాదునికి చదువు చెప్పింపవలెను దనుజకులమునకు ఆచార్యుడైనటువంటి శుక్రాచార్యులవారిని పిల్చుకరారా హోరికట్టికవాడా॥ అలాగే పిలుచుక వచ్చెదనయ్యా స్వామీ.

శుక్రాచార్యులు వచ్చుట. దరువు ఝంప ఘూర్జరి. ఆదితాళము.

శుక్రాచార్యులు వచ్చిరి| వేడుకమీర| శుక్రాచార్యులు వచ్చిరి| శుక్రాచార్యులు వచ్చె విక్రమముగ దనుజవ్రజేశ్వరుని నిజ సన్నిధి కేవిధముగ॥ ౧॥ మెండుగ రుద్రాక్షలు మెడనిండ వేసియును | దండకమండలము ధరియించి రీవిధి॥ శుక్రా॥ ౨॥ హేమకషాయము ధరియించి వదమేళ | కరములజపసరములు గడిగి నెన్నుదు ~~శ్రీచూర్ణ~~॥ శు॥ ౩॥ భద్రమైన శిష్యులు వారములు చదువ | గరుడాద్రిరామునినిజ ధామ నిజదివింప॥ శుక్రా॥ ౩॥

వ॥ ఓవరా హోరికట్టికవాడా నేను వచ్చినరాక దానవేంద్రునితో చెప్పరా హోరికట్టికవాడా. అలాగే చెప్పెదనయ్యా శుక్రాచార్యులవారు.

కట్టికవానివచనము ॥ అహో స్వామీ దానవేంద్రా దనుజకులాచార్యులైన శుక్రాచార్యులు వచ్చినారయ్యా దానవేంద్రా. హిరణ్యకశిపునివచనము,

యదుకులకాంభోజి-దరువు-రూపకం.

వందనము గురువరేణ్య దైత్యజన బృందపాలనశరణ్య ॥వంద॥ వందనము మందహాసేందు వదనసుందరానంద మోక్షదంద్వపదద్వంద్వ శుక్రాచార్య॥ వందనం-శరణు శరణయ్యా స్వామీ.

శుక్రాచార్యులవారు - శుక్రాచార్యులవచనము.

ఉచ్ఛిష్టాద్ధరతే పాపం రాష్ట్రే రోగనివారణం । తత్ఫలం కార్యసిద్ధించ పంచాంగఫలముత్తమం॥

అద్యోదయమార్తాండ మండలోదయాదుపరి చాంద్రమానేన ఈశ్వరనామసం॥ ఆషాఢబ౧౦ బుధవారం ౧౨ ఘడియలు అరుద్రానక్షత్రం ౪౬ ఘడియలు గౌలవాకరణం ౧౩ ఘడియలు యీదినము త్యాజం పూజ్యాం యాత్రోద్ధ్వ వేపుదివంశుద్ధిచక్రంగా వున్నది - నన్ను పిలుపించిన కార్యార్థ మేమి తెలవియ్యవయ్యా దానవేంద్రా॥ హిరణ్యకశిపునివచనము.

శా॥ అంధప్రక్రియనుండి వాడు బలుకొండ సత్ప్రక్రియా, గ్రంథంబిందుక లేను మీకు గురుపుత్ర కారుణ్య చిత్తుల్మనో। బంధుత్వాస్యులు మాకు పెద్దలు మమున్ వాటించి యీబాలకున్ । గ్రంథంబుల్ చదివించి నైకకళలంగా జేసి రక్షింపరే॥

వ। శాస్త్రం ఒక్క మో హిరణ్యకస్య పాలనసిద్ధము సేవాక్షణము వానికి ఆదియందు కృపచేసి మంత్రితన యులసహాపాఠులుగానిలిపి యీ బాలుని నీతికుశలుని జేయుమని ప్రహ్లాదునొప్పగించి తోడుకొని పోయెను నినం బోవ్వానంత॥ శుక్రనందనునిడు శుక్ర వెరీనందనుని కిట్లనెను.

ఆచార్యునివచనము॥ గీ॥ అన్న ప్రహ్లాద నీకు ముఖ్యందరిత్రుడు । చదువుకొండు రునీవు నచదువవలయు । చదువవచ్చినవారలు సరసమతులు । చదువురానున్న నగుదురు సభలలోన॥

వ॥ మెతస్ని మిత్యాధ మైపడువుకొండువు రావయ్యా అన్నా ప్రహ్లాదా॥ ప్రహ్లాదునివచనము॥ అలాగే చదువుకొనేనయ్యా ఆచార్యులవారు.

ఆచార్యులవచనము.

ఓరీ కట్టికవాడా మీరందరున్న గణేశుని ప్రార్థన జేయండ్రావోరి॥

కట్టికవానివచనం. । అలాగే గణేశుని ప్రార్థన జేసేనయ్యా ఆచార్యులవారు॥

ఆచార్యులవచనము॥ శ్లో॥. శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం। ప్రసన్నవదనం ధ్యాయేత్సర్వవిఘ్నోపశాంతయే॥

కట్టికవానివచనము ॥ అలాగే గణపతిప్రార్థన జేస్తిమయ్యా ఆచార్యులవారు,

ఆచార్యులవచనము ॥ వినరావోరికట్టికవాడా మీరందరున్ను ఓన్నా
మోహిరణ్యకశ్యపాయసిద్ధంనమఅనివ్రాసిచదవంజ్రావోరి॥
కట్టికవానివచనము॥ అలాగేచదివితీమయ్యాఆచార్యులవారు॥

ఆచార్యులవచనము.

ప్రహ్లాదుడుయేమివ్రాసినాడోవిచారించరావోరికట్టికవాడా.

కట్టికవానివచనము॥ స్వామీప్రహ్లాదా నీవుయేమివ్రాసినావోస[illegible]
వయ్యాస్వామీప్రహ్లాదా.

ప్రహ్లాదునివచనము అగజాననపద్మార్కంగజాననమహర్నిశం। అనేక
దంతంభక్తానామేకదంతముపాస్మహే॥
అలాగేగణపతిప్రార్థనజేస్తినయ్యాఆచార్యులవారు - (ఆచార్యులవచనము)
వ్రాలువ్రాయమనంగను వ్రాయవలయు - వ్రాలువజ్రాలు మేలువరాలు-
శ్రీచాలుశరసాలుమణులవరాలుకవుల- నేలు- శ్రీలోలుబోలును శ్రీలువ్రాలు

ప్రహ్లాదునివచనము.

అలాగేఓన్నమోనారాయణా దీనదయాళో- భక్తపాలనాభవరోగ
వైద్యా-నారాయణా అనిచదివినానయ్యాస్వామి॥
ఆచారులవచనము-అట్లనతగదుఅట్లనతగదు । ఓన్నమోహిరణ్యకశ్యపా
యసిద్ధంఅనిపల్కవోయిప్రహ్లాదా॥ (ప్రహ్లాదునివచనము)
అలాగుననే। గజవరదాఖట్వాంగవరదా। గంగాజనకా। దీనదయాళోగ
గనవర్ణా। నగరాజమందిరా। పరమపురుషా॥శ్రీమదఖిలాండకోటిబ్రహ్మాండ
నాయకా। శ్రీనివాసా। నమోనారాయణాయనివ్రాసిచదివినానయ్యాఆచా
ర్యులవారు॥ ఆచార్యులవచనము-ద్విపద॥
బాలుడాప్రహ్లాదభయమింతలేక। వ్రాలువ్రాయమటన్న।వ్రాయవునీవు-నే
పలుకవాక్యంబునీకేలరాదు- నీవువెరోకపలుకనేలపలికెదవు-క్రోభయభక్తి
గలిగిభూపతిమెచ్చునటుల నయముగాచదువుకోనయగుణసాంద్రా॥
వ॥ఓన్నమోహిరణ్యకశ్యపాయసిద్ధమనిపలకవోయిప్రహ్లాదా॥
ప్రహ్లాదునివచనము ॥ అలాగుననే।దీనదయాళో।భక్తపాలనా।శ్రీమన్నారా
యణా । అనేదేకానియితరనామంబు పలేకెదిలేదయ్యాఆచార్యులవారు ॥

హిరణ్యకశివుని వచనము.

ఓరీకట్టికవాడా యీసమయంబున ఆచార్యులసహితంబుగా ప్రహ్లాదుని
పిలుచుకరారావోరికట్టికవాడా।కట్టికవానివచనము.

అలాగేపిలుచుకనివచ్చేనయ్యాదానవేంద్రా.

వ॥ఆచార్యులుప్రహ్లాదసహితముగారాజసన్నిధికేతెంచిన॥

హిరణ్యకశిపునివచనము.

క॥ అన్నప్రహ్లాదనీవును। సన్నుతముగనిన్నినాళ్లుచదివినచదువే। దన్నా పద్యంబొకటిప్రపన్నుగనెరిగింపవన్నభావముతెలియన్॥

వ॥ వినరావోరికుమారనీవుచదివినగ్రంథంబులలోన న్నొకపద్యంబుజెప్పి దానితాత్పర్యమునామనస్సుకుతెలిసేటట్లుచెప్పరాఅర్భకా॥ ✻

ప్రహ్లాదునివచనము॥ ఉ॥ నొల్లశరీరదారులకునిల్లుకుచీకటినూతిలోపలం। ద్రెళ్ళగదిరుకేమనమతిభ్రమణంబునఖిన్నులై ప్ర। వర్తిల్లకసర్వమున్నతనిదివ్యకళామయమంచువిష్ణునం। దుల్లముజేర్చితారదవినుండుటమేలునిశాచరాగ్రణీ॥

వ॥ వినవయ్యాదానవేంద్రా। సర్వంవిష్ణుమయంజగతు।అనునిమిత్తంబున ప్రశస్తంబుగా। చిత్తంబుహరిపరాయత్తంబుచేయుటయుత్తమంబని తెలిసి సదివితినయ్యాదానవేంద్రా॥ హిరణ్యకశిపునివచనము.

శా॥ నాకుంజూడగజోద్యమయ్యెడిగదా। నాతండ్రియీబుద్ధిదా। నీకుం లోపలదోచెనోపరులుదుర్నీతుల్ స్మరింపించిరో। యేకాంతంబునభార్గవుల్భలికిరోయీదానవశ్రేణికిన్। వైకుంఠుండుగృతాపరాధుడతనిన్ వర్ణింపనీకేటికిన్॥

వినరావోరికుమారావైకుంఠుండనేవాడు। మనకులవైరివానినిబాగడమనియెవ్వరుజెప్పినారో।చెప్పరావోరిఅర్భకా॥ప్రహ్లాదునివచనము.

క॥ తనువాగ్భవలసత్యముల్ శ్రవణముల్ దాసత్వముల్ వందనా।ర్చనముల్ సేవయునాత్మలోనెరుకయున్ సంకీర్తనల్ సలుజింతనం। బులునీదొమ్మిది భక్తిమార్గములసర్వాత్మున్ హరిన్నమ్మి। । జ్ఞానుడైయుండుట భద్రమంచు తతులన్ సత్యంబుదైత్యోత్తమా॥

వ॥ వినవయ్యాస్వామీదానవేంద్రా యీతొమ్మిదిభక్తిమార్గములచేనారాయణునిసేవించినానయ్యాదానవేంద్రా॥హిరణ్యకశిపునివచనము.

వ॥ యీవిధంబుకొడుకునుడువులుచెవులకుములుకుల। క్రియనాదవినపెదవులుదడవుడువదరిపడి గురుసుతునిగనుంగొని యీదుష్టకథలెవ్వరుబోధించిరనిననాచార్యుండుదానవేంద్రునకిట్లనియె॥ఆచార్యులవచనము॥

క॥ నీపాపనిజదివించెద। నీపాదములానయింకనిపుణతతోడన్।గోపింతు ముదండింతుముగోపింపకుమయ్యదనుజకుంజరవింటే॥

వ॥ వినవయ్యాదానవేంద్రానీకొమారునిలెస్సగాశిక్షించివిద్యచెప్పుతాము నీవుకోపింపవలదయ్యాదానవేంద్రా॥ ఆచార్యులవచనము.

క॥ నేమేమోయీప్రహ్లాదా। మామానముచూరగొనగమర్యాదానా। వై మారుమేముబలికిన।నామమెవచింపవయ్యానయగుణసాంద్రా॥

వ॥ వినవయ్యా ప్రహ్లాదా మీ సంస్కృత గిరములలో హరి స్తుతించు కారణంబు [illegible] చేసి కోపంబు వచ్చును యికనైనా ఓన్నమో నారాయణాయ నమః అని పలుకవయ్యా ప్రహ్లాదా॥ ప్రహ్లాదుని వచనము

అలాగున నే యిందిరా మనోహరా వైకుంఠవాసా నారాయణా దీనదయాళో అని పదివేల జన్మాని యితర నామంబులు పలుకను [illegible] ఆచార్యులవారు॥ ఆచార్యుల వచనము. [illegible]

పంతమేల రయి ప్రహ్లాద నీవు । [illegible] దానవేశ్వరుడు । పుండరీకాక్షు [illegible] । వేదశాస్త్రములు [illegible] । కోదండమున వేసి కొట్టెను నిజము॥

వ ॥ వినరా నారాయణ ఓన్నమో నారాయణాయ నమః [illegible] లేనట్లుల యితే కోదండము వేసే నిజము తెలియ పలుకవోయీ ప్రహ్లాదా॥ ప్రహ్లాదుని వచనము.

అలాగున నే ఓన్నమో నారాయణా దీనదయాళో నా భక్తులపాల నమో నారాయణాయని పదివేల జన్మాని యితర నామంబు పలుకను [illegible] ఆచార్యులవారు॥ ఆచార్యుల వచనము.

వినరా [illegible] ప్రహ్లాదుని కొట్టగ దానవేంద్రా వారి॥

[illegible] వాని వచనము॥ అలాగే వేశే [illegible]॥

ప్రహ్లాదుని వచనము. [illegible] రాగము - అట తాళము.

దానవ నాయకుని దండింపదలచిరి. నాను దేవా. నన్ను [illegible] పాలింపవలెనయ్యా నాను దేవా॥ ౧॥ దానవేంద్రుని సన్నిధానము [illegible] ను దేవా - [illegible] నాను దేవా॥ ౨॥ [illegible] నాను దేవా - నన్ను [illegible] నాను దేవా॥ ౩॥ కోదండమున నన్ను కొట్టుచు [illegible] నాను దేవా ॥ ౪ ॥ [illegible] నాను దేవా॥ ౫॥ [illegible] నాను దేవా - గరుడాద్రివాస [illegible] నాను దేవా॥ ౬ ॥ [illegible]॥ [illegible] [illegible] । [illegible] । [illegible] । [illegible]॥

ఆచార్యులు ప్రహ్లాదుని దానవేంద్రుని సన్నిధికి దెచ్చుట.

అని బుజ్జగించి దానవేంద్రుని సన్నిధానమునకు దోడ్తెచ్చి

సీ॥ ఆగమనిగమార్థవానుచింతనసుధామాధుర్యమున మేనుమరచు
వాని। సంభ్రోజగర్భాదులభ్యసింపగలేని హరిభక్తిపూర్ణమైనవాని। మాత్స
గర్భమునఁజొచ్చి నన్నాదిమొదలుగా జిత్తమందు హరిభక్తి నెఱపువాని నంకించితన
లోనదలఁచి... చుంబు శ్రీవిష్ణుమహిమగని తలఁచువాని। వినయమునాచార్యబుద్ధివి
వేకము... శిష్యులనొకటఁబెనగొనవాని। శిష్యులకులలోకవంగభావ్యజీరిగు
రుడు। సుందరీకదొప్పెడఁ శ్రీకిఁబుకుమారుఁడు॥ ఆచార్యులవచనము.

క॥ శిష్యులెల్లను... బలుకు। పత్తుంబులు... నిని పారగుడవ్వోక్క। ర
క్షోవంశాధీశ్వరునకుఁబుత్త్రుండ వీవు... బల మెక్క॥

వ॥ నీవు వయ్యాధ్యాన... విద్యాత్త్వ సెప్పినాను
ము రేవిబాలుండ వంద్యాస్థానవే. ప్రహ్లాదుని వచనము.

శా॥ చోద్యం బెట్టులఁ... శోధించి నేమేమియు। వే
దాంతంబులు సెప్పఁగోరి... ప్రదేశించిరో। విద్యాసారమెఱుంగ
గోరితిఁ... శాస్త్రంబులో। పద్యంబొక్కటి సెప్పినాథ మునుగ తాత్ప
ర్యంబు... ॥

వ॥ ఇవి రామోరిపురా... రాయున్నినవుబలమ్ము... పవులోగానాక్ష
పత్రంబు సెప్పి ... మనస్సుకు తెలిసేటట్టు చెప్పరా డింభకా.
ప్రహ్లాదుని వచనము.

క॥ చదివించిరి... చదివినవి... శాస్త్రంబు
... మంత్రములో... ॥

సీ॥ ... కరములు ... శ్రీనాథుపై... జిహ్వజి
హ్వ। ... చూచుటలు... శిర
... । విష్ణునాకే... మనము।
... పురుషోత్తముని... బుద్ధిబుద్ధి। ... దేవు
నిచింతించు... । చక్రహస్తుని ప్రకటించి ... । ఇంతిని ధవు
జెప్పెడి గురుడు గురుడు। తండ్రిహరిఁ జేరుమని పొడిగండ్రి తండ్రి॥

సీ॥ కంజాక్షునకు గాని కాయంబు కాయమే పవనగుంఫితచర్మభస్త్రి
గాక। వైకుంఠు పొగడని వక్త్రంబు వక్త్రమే ఢమఢమ ధ్వనితోడి ఢక్క గాక।
హరిపూజనము లేని హస్తంబు హస్తమే తరుశాఖ నిర్మిత దర్వి గాక। కమలేశు
జూడని కన్నులు కన్నులే తనుకుడ్యజాలరంధ్రములు గాక। చక్రిచింత లేని జన్మం
బు జన్మమే తరళ సలిల బుద్బుదంబు గాక। విష్ణుభక్తిలేని విబుధుండు విబుధుడే।
పాదయుగముతోడి పశువు గాక॥

వ॥ వినవయ్యా దానవేంద్రా సకలచరాచర అణురేణుతృణకాష్ఠ స్థావ

రజంగమాదులయందున్ను సర్వంవిష్ణుమయం జగత్తనియేడివాక్యంబులువే దాంతంబు మొదలైన దివ్యకథలయందు మొరబెట్టుచున్నదిగావున నెల్లవారికి ని శ్రీమన్నారాయణమూర్తియేగతియనిసదివినానయ్యా దానవేంద్రా॥

వ॥ అనిన దానవేంద్రుండు బాలునినవలోకించియిట్లనియె॥

హిరణ్యకశిపునివచనం॥ క॥ ఒజ్జలుచెప్పనియీమతి। యజ్ఞాతుడవైననీకుమరియె వ్వరిచే। న జ్ఞాతమయ్యె బాలక। తజ్జనులం బేరుకొనుముతగనామ్రోలన్॥

వ॥ వినరా డింభకా యీదుష్టకథలు యెవ్వరుబోధించినారో చెప్పరా యనినతండ్రికి ప్రహ్లాదుండిట్లనియె॥ ప్రహ్లాదునివచనము.

ఉ॥ అప్పుడు చీకటింబడి గృహవ్రతులై విషయప్రసక్తులై। చచ్చుచుబు ట్టుచుంబొరలజర్వితచర్వణులైనవారికిన్। జెచ్చెరపుట్టునే పరులుజెప్పిననైననిజేచ్ఛనైననేర్పించిననైన గాసిలకునేగిననైన హరిప్రబోధముల్॥

వ॥ వినవయ్యా దానవేంద్రా శ్రీమన్నారాయణుండేగతియనినాస్వ యంకృతంనుంచివదిని నానేగాని మరియెవ్వరు జెప్పలేదయ్యా దానవేంద్రా.

అనినబాలునివచనంబులు కర్ణకఠోరంబులై తోచిన ఆచార్యులంజూచి దానవేంద్రుండిట్లనియె॥ హిరణ్యకశిపునివచనము.

శా॥ పటుతరనీతిశాస్త్రచయపారగుజేసెదననిచుబాలు। పట్టుగొని పోయివానికిననహాణమునైన విరోధిశాస్త్రము। లుటిలపలజెప్పివాడివుభ్యగు ప్రవదుండవటంచునంటితం। కటకటబ్రాహ్మణాకృతివిగాక యథార్థబ్రాహ్మణుండవే॥ *

వ॥ వినరయ్యా ఆచార్యులవారు యీబాలునినీతిశాలుని జేసెదమని చెప్పిపిలు చుకపోయి వీనికికొరగానిదుష్టకథలు బోధించితిరేమయ్యా ఆచార్యులవారు॥

ఆచార్యులవచనము.

క॥ మిత్రులముపురోహితులము। పాత్రులమేమదియుగాక భాగవతుల మునివృత్తినిటువలెసేయగ। శత్రులమేదైత్యజలధిచంద్రమవింటే॥

వ॥ వినవయ్యా దానవేంద్రా మీకుమిత్రులముపురోహితులము భాగవతు లోత్తములనిపించుకొన్నవారము ఇట్లా కుహకములు చేసేమా మామీద మీరుకోపించవలదయ్యా దానవేంద్రా॥ ద్విపద-ముఖారీరాగము.

అంతఃపురంబుతానతివేగమునను। సంతసంబునస్నానసంధ్యలుదీర్ప। తర్పణంబుననప్పుడుదలచి; వింతగానటుమళ్ళివిఖ్యాతలయిన। మంత్రినం దనులారమనరాజుపేరు। ఖ్యాతిగాజనువుడీభయభక్తిగలిగి। యనిచెప్పిపుత్రుడు తానాలయంబునకు। జనెమఱస్నానాదిజపకృత్యములకు॥

వ॥ వినరావోరిప్రహ్లాదా నేనుజపకృత్యములదీర్చుకొనివస్తున్నాను

మీరు ఓంనమోహిరణ్యకశ్యపాయసిద్ధంనని చదువుకొంటూవుండ్రా ఓరి శిష్యులారా॥ శిష్యులవచనము.

ఆలాగేపోయిరండ్రయ్యాస్వామిఆచార్యులవారు.

క॥ ఆటలకుదన్నురంమని । పాటించినిశాటసుతులు భాషించినదో౦ పాటకులేండ్రకుమారుడు । పాటవములవారిజేరిప్రజ్ఞాన్వితుడై॥

ఉ॥ బాలకులారరండుమనప్రాయపుబాలురుగొందరుర్విపై। గూలుట గంటిరేగురుడుక్రూరుడనర్థచయంబునన్దు । దుశ్శీలతనర్థకల్పనము జెప్పెడిగ్రాహ్యముగాదుశాస్త్రము । శ్మైలెరుగిందన్వినినమీకునిరంతరభద్రమయ్యెడిన్॥

వ॥ వినరోయి తంమ్ములారా మీకునిరంతరమున్ను భద్రముగావుండేటటువంటిబోధచేస్తున్నాను రాండ్రోయితంమ్ములారా॥

అనినబాలురిట్లనిరి॥ బాలులవచనము॥

క॥ క్షుద్రులమగుచునునాలుగు । సముద్రంబులనడుమగల్గుములోకజనో౦ । పద్రముజెయుమనకున్ । భద్రధీభగుమేలువిన్యప్రాప్తంబగునే॥

వ ॥ వినవోయియన్నా యీచతుస్సముద్ర మధ్యంబున ననేకగోధూమసురహింబులుజేసి క్షుద్రజన్ములనుకు మనకట్టినదివ్యకలిగేక్రమం బెట్లనో జెప్పవోయివన్నాప్రహ్లాదా॥ ప్రహ్లాదునివచనము.

వ॥ సవినుడుసకలజన్మంబులుయందునుసుధమాచరణకారణంబైనమానుషజన్మంఅదుర్లభం బందు బురుషత్వంబు దుర్లమంబదియు శతవర్షపరిమితంబైన జీవితకాలంబు నియతంబైయుండునందు సగమంధకార బంధురంబై రాత్రి రూపంబుననిద్రా దివ్యవహారంబులని రర్థకంబైనను జికిత్సపంచాశద్వత్సరంబుల బాల్యకౌమారకైశోర వయోవిశేషంబులచేత బట్టువడి దురవగాహంబులైన కామక్రోధలోభ మోహమద మత్సరంబులను పాశంబులగట్టుబడివిడివడిసమర్థుండుగాక ప్రాణంబులకంటే మధురాయమానమైన కృష్ణకులోనై భృత్యతసహరణికమణంబుల ప్రాణహానిమైన నంగీకరించి పరాహార్థంబుల నర్థింపుచురస్యసంభోగ చాతుర్యసౌందర్య విశేషంబుల ధైర్యవల్లివకాలవిత్రంబులైన కవంబులను మహనీయమంజుల మధురాలాపంబులు గల్గి శీవకులైనశిశువులను శుత్రయోరూపధన్యలగు కన్యలనువినయవివేకవిద్యాలంకారులయిన కుమారనుకాంక్షిత ఫలప్రదాతయగు భ్రాతలను మమత్వప్రేమదైన్యజనకులయిన జననీజనకులను సకలసౌజన్యసింధువులైన బంధువులను కనక వస్తువాహన సుందరంబులయిన మందిరంబులను మకరంబులయిన వివిధభృత్యనికరంబులను వంశపరంపనాయత్తంబులయిన విత్తంబుల వర్జింపలేక సంసారంబు నిర్జింపనుపాయంబుగ్గానక తంతువర్గంబున నిర్గమద్వారశూ

న్యంబంబున మందిరంబుఁ జేరి జిహ్వపడి వేడలేడి పాటవంబుగా దగులువడు కీట
కంబు చందంబున గృహస్థుండు స్వయం కృతకర్మబద్ధుండయి శిశ్నోదరాదిసు
ఖంబుల బ్రమత్తుండై నిజకుటుంబపోషణ పారవశ్యంబున విరక్తిమార్గంబు దెలి
యనేరక స్వకీయ్యాపరకీయ్య భిన్నభావంబను సంధకారంబునం బ్రవేశించుం
గావున కౌమారసమయంబునను నీభాగరిష్ఠుండయి పరమభాగవతధర్మంబ
నుష్ఠింపవలయు దుఃఖంబులు వాంఛితంబులు గాక చేకురుభంగిని సుఖంబు గా
లానుసారంబులై లబ్ధంబులగుం గావున వృథాప్రయాసంబున నాయుర్వ్యయం
బు సేయందగదు హరిభజనంబున మోక్షంబు సిద్ధించు విష్ణుండు సర్వభూతం
బులకు నీశ్వరుండు ప్రియుండు ముముక్షుండగు దేహిని దేహావసానపర్యం
తంబు నారాయణచరణారవింద సేవనంబు కర్తవ్యంబో యితంములారా॥

సీ॥ కంటిరే మనవారు ఘనులు గృహస్థులై విఫలులైరి కొన్న వెర్రితన
ము। భద్రార్థులై యుండి పాయరు సంసార పద్ధతి నూరక పట్టుపడరి। కలయో
నులం దెల్ల గర్భాద్యవస్థల పురుషుండు దేహియై పుట్టుచుండు। దన్నేరుంగడు
కర్మతంత్రుఁడై కడపట ముట్టడు భవశతములకునైన। దీనశుభము లేదు దివ్య
కీర్తియు లేదు। జగతి పుట్టి పుట్టి చచ్చి చచ్చి। పొరల నేల మనకు పుట్టనీ చావనీ
త్రోవ వెదకికొనుట దొడ్డబుద్ధి॥

వ॥ అనిన బాలకులిట్లనిరి॥ బాలకుల వచనము॥

క॥ సేవింతుమని నెప్పుడు। భావింతుము రాజవనుచు బహుమార్గము
లం। గావింతుము తెలియము నీ। కీవింత సుజ్ఞప్రకాశమే క్రియ గలిగెన్॥

వ॥ ఓ స్వామి ప్రహ్లాదా నీవే ధీరవని యహర్నిశాదులయందు నెడ
బాయక యుంటిమి గదా మాకు తెలియకుండా యీ మహాతత్త్వము నీకేలాగు
న ప్రాప్తంబాయనో చెప్పవన్నా ప్రహ్లాదా॥

ప్రహ్లాదుని వచనము- ద్విపద- ఆనందభైరవి రాగము.

వినరయ్య సఖులార విశదంబుగాను - వనజాసనను గూర్చి వైరుల గెల్వ
తపమాచరింపమా తండ్రి బోగాంచి - కుడతుడై జంభారి గురు రభసమున మా
పురి గొల్లాడి మానగరు జొచ్చి। పాపమనక ఘన పతివ్రతయయిన। మాతల్లి చె
రగొని మఖరిపుండు బోవ। భూతేశ పుణిను డిగొనగ నారదుడు। ఆమార్గ
మున వచ్చి నాపు నీక్షించి। ఈ — నీ చెర కెందుకో సరము। తెచ్చినాడవు వి
బుధేంద్ర జఠరమున। సచ్చరిత్రుండయిన పభ్యుడున్నాడు। అని చెరవిడిపించి యా
పతివ్రతను। తన మాశ్రమంబున తగ నుంచి యేమ। గర్భంబులో నుండు గా హ
రి కథను। నిర్భరమైనట్టి నిశ్చలతత్వ। మాకతి చెప్పను నాకు సంభవంబాయె।
మానిని యా మాట చెవులొల్లి మరచె। నటువలె నాతండ్రి యజుని చే వరము। ఘట

కు ద్వైగా కడుసంభ్రమమున । మము వెంట బెట్టుక మాపురికి జొచ్చె । కమని
య్యముగ పూర్వకథ యిట్టిదనిన॥

వ॥ వినరయ్య హితంములారా మాతండ్రియైన దానవేంద్రుండు దిగ్విజయంబు కొరకు బ్రహ్మను గూర్చి తపస్సు జేసెనిమిత్తమై యమరాద్రికిం బోయె నా సమయంబున దేవేంద్రుండు దండెత్తివచ్చి మా పట్టణమెల్ల కొల్లబెట్టి మాతల్లి మైనసు సీనను చెరగొనిపోవునట్టి సమయంబున నారదుండు కైలాసమునుండి యేతెంచి మాతల్లి చెరవిడిపించి తనయాశ్రమంబునకు దోట్కొనిపోయి పుత్రికగా భావించుకొనియుండె నప్పుడే నేను గర్భంబులో నుండగా నాకు పరతత్త్వమార్గంబు బోధించెనది మొదల్ల నాకనుభవంబయ్యె మాతల్లియు మానని యొగుట శేమర చెనంతన జననిచే వరంబు నొందె మాతండ్రియేతెంచి కడుసంభ్రమంబున వెంట బెట్టుకొని మాపురంజేరె నిది మా పూర్వవృత్తాంతంబు వినుడు॥

క॥ గురువులు తమకనులోబడు । తెరవులు జెప్పెదరు విష్ణుదివ్యపదవికిన్ । దెరువులు జెప్పరు చీకటి । బరువులు బెట్టుగ నేసబాలకులారా॥

క॥ తెండెల్ల పుస్తకంబుల ।నిండా జార్వ్యనకుమరలనేకతమునకున్ ।రణ్డుం విశేషము జెప్పెదపొండోల్లని వారుకష్టపుంజము పాలై॥

వ॥ వినరో హితంములారా ఆచార్యులు చెప్పిన దొరమలవీసజిడించండి ఆచార్యులిచ్చిన పుస్తకాలవెనుకనేయండీ ఇంకా మీకు విశేషము జెప్పెనరాండి రానివారు పాపపుంజములపాలైపోం డో హితంములారా॥

క॥ ఆడుదము మనము హరికథ। పాడుదమే ప్రొద్దు విష్ణుభద్రయశంబుల్ । వీడుదము దనుజసంగతి । గూడుదము ముకుందభక్తకోటిన్ మాటికిన్॥

వ॥ ఆసమయంబున శుక్రాచార్యులేతేర బాలకులు తమ పుస్తకాలవెనక్కు వేసి యాక్షేపణ చేయగా నాచార్యుండు రాజసన్నిధికేతెంచి యిట్లనియె॥

ఆచార్యుల వచనము.

శా॥ రక్షోబాలుర నెల్లనీకొడుకు జేరంజీరి లోననా । శిక్షోమార్గము లెల్ల కల్లలని యాక్షేపించి తానందరిన్ మోక్షాయత్తుల జేసినాడు మనకంబోసంబు వాటిల్లె నీదత్త్వంబున చక్కజెయవలయున్ దైతేయవంశాగ్రణీ॥

వ॥ వినవయ్యా దానవేంద్రా నీకొమారుడు మేము చెప్పిన పాఠంబులని నజిడించి మేమిచ్చిన పుస్తకాల వెనక్కువేసి ఆక్షేపన జేసెను నేపోయివచ్చెదనీ వేవిచారించుకోవయ్యా దానవేంద్రా॥

వ॥ అని చెప్పి శుక్రాచార్యుడేగిన యనంతరంబున [illegible] సంజాచి హిరణ్యకశ్యపుండిట్లనియె॥

హిరణ్యకశిపుని వచనము.

శా॥ ఆచార్యోక్తము యానిబాలుండు మోక్షశక్తి బుట్టించినీ హాచాల

త్వముజూపి విష్ణునహితకథనర్గాంచిమద్యైత్యవం। శౌచారంబులునీరుజెనీతి
విమూఢాత్మకులదోహాని। న్నిబుధజంతుర్పటమేలు జంపి కులమున్నిదోషప
ముజేసెదర॥ వ॥ వినరాడింభకా ఆచార్యోక్తమయిన చదువువిసర్జించి
హితములయినవిష్ణుకథలబాలురకు పన్యసించిమతుల గురువులైన శుక్రా
చార్యులనాక్షేపణజెస్తివేమిరాయర్భకా॥

ప్రహ్లాదునివచనము- ద్విపద- ఆనందభైరవి-

దానవరాజేంద్ర దైవయోగమున- హానీగల్గునెము క్తికీరమైన విష్ణు
నామము సేవింపనసురులయందు- కామరూపులుమహాకఠినమానిసులు- దుష్ట
చేష్టలకెలదోబిజాలోత్తములు- శిష్టహింసితులువిశిష్టవర్జితులు - కావునదా
నవకంఠీరవేంద్రా- సేవానిదుబుద్ధులెల్లమరచితిని - హరిభక్తికంటెనుయతి
శయంబయిన- తెరగెద్దిముక్తిధీరాగ్రగణ్యా॥

వ॥ వినవయ్యాదానవేంద్రా రక్షోబాలురకెల్ల మోక్షయుక్తులుపదే
శంచెస్తివని మందలిస్తిరిగావునదానవులు మహాకఠినాత్ములువారి బుద్ధులుచె
రిచినందునసార్థకమేమి పరమపావనుండయిన శ్రీహరినమ్మినాడను యితర
నామంబులనేనుడుంచనయ్యాదానవేంద్రా॥

హిరణ్యకశిపునివచనము- దరువు- మధ్యమావతి- ఆదితాళం.

వైరివీడు వైరివీడు వైఖరమీతగానేడు పౌరుషమున వీనిమెడపైననిల్చిం
దొబ్బరయ్యా॥ వై॥ నేడునామాటకు బదులువీడు రొదురు తిరిగేమాటలాడ
చున్నాడువీని నెజూడనైఁజంపరయ్యా॥ వై॥ కోనవాడయినగరుడాద్రివాసుని
కిచాలాతనుదాసుడయిత్రేలుచున్నాడు - దైత్యకులనడతవిడిచి॥ వై॥

వ॥ వినరాహోరికట్టికవాణామూఢుడయిన ప్రహ్లాదునిచెతనాపేరుచదివిం
చుచదవకపోతే మనహజారంమీద నెక్కించి ద్రొబ్బించిచంపరాహోరి॥

కట్టికవానివచనము-ఆలాగే దొబ్బెనయ్యా దానవేంద్రా.

గీ॥ దానవేంద్రుండితదయలేకనీయుడ। కోపదించినన్నుగోనుచువేగ
మేడమీదనుంచి మేదినిపయిద్రొబ్బు। మినుచుపల్కెకదమహానుభావా॥

వ॥ వినవయ్యాప్రహ్లాదా దానవేంద్రుడుహజారంమేడనుంచి ద్రొబ్బ
మనిసెలవిచ్చినాడుమపోదామురావన్నాప్రహ్లాదా॥ ※

ప్రహ్లాదునివచనము-ఆలాగేపోదామురా రాహోరికట్టికవాడా.

దరువుశంకరాభరణం-ఆదితాళము.

హరిహరికోనారాయణా అచ్యుతానందగోవింద - కరుణతోనన్నుర
క్షించుకంజాతదళలోచనా॥ హ॥ నీపాదపంకజములునేప్రొద్దుసేవింతుమిగు
లనేపాపముసేయనగనేను తాపసమందారశౌరి॥ హ॥ నేడువాడుదనుజేంద్రు

చుజూడనైనన్ను పెద్దమేడమీదను నెక్కించి మేదినిపయిఁద్రోబ్బమనెను॥ హ॥
నీవెదికుఁ యితరమయిన దైవములను దలచనొల్లహ వనమాలికా నన్నుచే
పట్టిదయచూడుశౌరి॥ హ॥ మందహాసవదనారవింద ఘనమునిబృంద వంద్యమా
నసేంద్రిలానందాశ్రమునుండా॥ హ॥ నిండజెందవలనుమునుండగత్తుకగరుడా
ద్రిమందిర సచ్చిదానందయిందిరవనయనా॥హ॥౬॥ (ద్విపద ముఖారి)

శ్రీరమణీలోలశృంగారహార-నీరదజదలనేత్రనిర్మలగాత్రశక్తిచాలదు
నాకు శాశ్వితములైన। ముక్తిమార్గములిచ్చిముదమునబ్రోవుమీ క్షితిసుఖము
లనేనొల్లదేవ - పక్షీంద్రవాహనపన్నగశయన-దేవజగన్నాథదేవేంద్రవంద్య
పావనగరుడాద్రిపాలశ్రీలోల॥

హరేనమోనారాయణాభక్తపాలనాథభవరోగవైద్యా.

దరువు పున్నాగవరాళి- ఆదితాళము.

సామినన్నుకరుణజూడరా - సద్గుణసాంద్రాసామినన్నుకరుణజూడ
రా॥ప॥ సామినన్నుకరుణజూడు యేమియెరుగనివాడను॥ వు॥ నిన్నేనెరనమ్మి
నారసీరజలోచనహాని పన్నగశయనయాపన్నశరణ్యకన్నతండ్రి క్రోధించక
న్నదికెవ్వరున్నారు॥ సా॥ చింతితఫలదాయకనిగమాంతసంచారజగదంత
రాత్మకాది మధ్యాంతరనితనీన్నెంతురా యీవేళయింతింతనిచూడకనా॥
సా॥వాసుదేవవరదుడుని వాసాకేశ వగరుడాద్రివాసవైకుంఠవాస వాసవ
పోషమానసతీమందనమనమంజులభావనా॥సా॥౪॥

క॥ కూరుండైదనుజేంద్రుడు । గిరతననుమేడనుంచిదిగిద్రోబ్బను।
గంభీరతపనికినద్రోబ్బిరి। కారుణ్యాంబుధివినన్నుగావుధరిత్రీ॥

శ్లో॥ విష్ణుశంకెజగన్మాతః శంఖవణ్ణమహితతే। అనేకరత్నసంభూతె
భూమదేవినమోస్తుతే॥ వ॥ విష్ణుశక్తివై జగజ్జననివై యనేకరత్నములతోగూ
డుకొన్నట్టియాభూదేవినీకునమస్కరించెదనప్పూ నాశ్రమనివారింప వమ్మా
యని ప్రహ్లాదుండు వేడుచుండ నాతనిరక్షింపభూదేవి యేతెంచెనెట్లనిన। భూ
దేవివచ్చుట॥ దరువు-మధ్యమావతిరాగము-ఆదితాళము.

వచ్చెనుభూదేవివైఖరిమీరా । ముచ్చటప్రహ్లాదుబ్రోచె మోదముతో
డుతను॥ వ॥ బంగారుసొమ్ములుబెట్టిపట్టుచీరమొలగట్టిమురంగైనరవికెదొడి
గిరిహానిమించుకాంతితోడ॥వ॥ ౨॥ సకలజనులుపొంగిచూడసామజయానమ్ము
తోను।ప్రకటమైనవేణికటిపైభాసురముగతూగియాడ॥వ॥ ౩॥ వరసుందరమై
నగరుడాద్రిమందిరుని సద్భక్తునియందు చాలాకరుణగల్గిన మందహాసముఖ
ముతోడ॥వ॥౪॥ వ॥ ఇట్లేతెంచిప్రహ్లాదునింగాంచుభూదేవియిట్లనియె॥

భూదేవివచనము-ద్విపద.

భాగవతాధ్యక్ష పావనదక్ష। భోగీంద్రశయన తారబుధపరివార। బాలుడా ప్రహ్లాద పరగంగనిన్ను। పాలింపవచ్చితి భయపడవలదు। వాలాయముగ శ్రీనివాసుని గొల్వ। నెలకొల్పుము భయమెవ్వరికైన। చలము చేమకరి చేయాసామజాధిపుని। చాలబాధించిన సమయంబునందు। కడుడస్సి కరిరాజు కంజాక్షు బొగడ। వెడమకరిని జంపి చెన్నుగా కరిని। రక్షించె శౌరి యారాక్షసుత సేయు। శిక్షలనీకెల సిద్ధించు భయము॥

వ॥ వినవయ్యా నీవు పరమభాగవతశిఖామణి ఆదిశేషావతారుండవు కావున నిన్ను రక్షించేనిమిత్తమై యిందువచ్చినాను నీవు భయపడలదు పూర్వంబున గజేంద్రుని మకరి నిహింసింప కరుణించి యాక్షణంబున నేతెంచి మకరిం జంపి గజేంద్రుం గాంచినట్టి శ్రీమన్నారాయణమూర్తి నిన్ను రక్షించునయ్యా పరమభాగవతశిఖామణి॥ ప్రహ్లాదునివచనము.

దరువు-ఆదితాళము-శుద్ధకాంభోజిరాగము.

తల్లి భూదేవి నీదయచేత బ్రతికితిని ఫుల్లాబ్జదళలోచన పూర్ణచంద్రనిభాస్య॥ ౧॥ కొండపై మేడనుంచి పుడమిమీదికి ద్రొబ్బ కడగి మహాపరాక్రమడయి నా బ్రహ్మజ్ఞాని॥తల్లి॥ ౨ ॥రక్కసుల కేడు మక్కువింతయు లేక శిక్షించిన నన్ను గక్కున దోసెను॥తల్లి॥ ౩॥ గరుడాద్రివాసుని కారుణ్యమున వచ్చి కరము పట్టి నన్ను గారవించితివేట్ల॥తల్లి॥౪॥

క॥ ఎల్లజగంబుల కనుమరి। తల్లివి గానుండు గాన దయతో నన్నుం। బెల్లుగ బ్రోచితివి సరి। యుల్లాసముతోడ నీవు సుకిజనుమీ॥ వ॥ వినవమ్మా భూదేవి నీదయారసము చేత సుబ్రతికితిని నీవింక నిశ్చటనుంటే విశేషముగానుండదు నీవు పోయి రావమ్మా తల్లి॥ భూమిదేవివచనము. దరువు-నాదనామక్రియ ఆది।

పోయివచ్చెదనయ్య పుణ్యశరీర మానికేయ- భక్తాళిసహాయ-ప్రహ్లాద నేను॥ కంజాతభవనుత సత్కర్మవిధేయ మంజుభాషణమహిమ లెన్న శక్యమే॥పో॥ దానవేంద్రుడు సేయు హీనహింసలు నిన్ను పూని సోకవు పోత్రిభువనవందిత। పోయి॥ భద్రమయినట్టి గరుడాద్రివాసుని- నిజముద్ర ధరించిన సముద్రగంభీర నేను॥పోయి॥

గీ॥ పోయివచ్చెద ప్రహ్లాద భువనమోద। భక్తవరదుని బొగడెడు పావనులకు హింసలెల్లను సుఖములో హేమవర్ణ। చాలదయనుంచు గుణధామ సత్యకామ॥

వ॥ వినవయ్యా ప్రహ్లాదా నీవు పరమభాగవతశిఖామణి యాదిశేషావతారుండవు దానవులు చేసిన హింసలు జెందకుండా శ్రీమన్నారాయణమూర్తి నిన్ను రక్షించునయ్యా పరమభాగవతశిఖామణీ॥

ప్రహ్లాదునివచనము- దర్బారు ఢిల్లీ(?) కాంబోది(?)- ఆది.

భూదేవికరుణనుంచి- భువనమోహన బ్రతికితి కామితభక్తాళిరక్షకంజద ళాక్షా॥భూ॥ లోకనాయకసుశ్లోకపాక శాసనవందితానేక పావనశ్రీకాంతా నీలవర్ణాచ్యుతానంతా॥ భూ॥ నీవెపికుడు-నీరసము చరిత దేవాదిదేవా సర్వేశ- పావనగరుడాద్రివాస పాలితకేశా॥

వ॥ఇట్లు హరినుతింపుచు ప్రహ్లాదుండు వెలుంగుచుండం గాన్చి కట్టికవాండు హిరణ్యకశిపునికడకుం జని యిట్లనియె॥ కట్టికవానివచనము.

గీ॥ దనుజనాయక నీ ముద్దు తనయుడయిన బాలు ప్రహ్లాదు దోడ్తెచ్చి నిర్భ్రమముగ నుం మేడ నెక్కించి దొబ్బిన మిక్కుటముగ। తేజరిల్లుచునున్నాడు దేవవైరి॥

వ॥వినవయ్యా దానవేంద్రా నీకుమారుని మేడమీద నెక్కించి దొబ్బించి నా చావులేకుండా కోటిసూర్యప్రకాశముగా వెలుగుచున్నాడయ్యా స్వామీ దానవేంద్రా॥ హిరణ్యకశిపునివచనము.

క॥ఆహా యేమి విచిత్రము। సాహసబలాఢ్యుండు గాని శౌర్యుండు గాని। బహు మహిమకాడు వినికి। నిమాత్రము గావించుతురగునే నెరిగింతుక॥

క॥ మదకరిని దెచ్చి యిప్పుడు। ముదమున ప్రహ్లాదు బట్టి ముందర బలమోహదమున ద్రొక్కించినమరి కదలకనుం జచ్చు కట్టికవాడా॥

వ॥ వినరా కట్టికవాడా మూఢుడైన ప్రహ్లాదుని చంపవలెను జాగ్రత గా మాంస్త్రికుని పిలుచుక రారా వోరీ॥

అలాగే పిలుచుకవచ్చెనయ్యా స్వామీ దానవేంద్రా॥ మావటిడు వచ్చుట॥

దరువు-అటతాళము- పంతువరాళీ.

మావటీడు వచ్చెను- మదాంధుడై- మావటీడు వచ్చెను మావటీడు వచ్చెను మంచి వన్నెల చంద్రకావి వస్త్రము జుట్టి కిరీటిధికొల్పుచుచు॥ మా॥ ౧॥పొంకముగా హేమకంకణములు మ్రోయ వంకరయిన మేల్ అంకుశమును బట్టి॥ మా॥భక్త పాలన ఖగపర్వత నిలయు భక్తుని ద్రొక్కింపభద్రేభమును గొంచు॥ మా॥ ౩॥

దరువు-ఆదితాళము.

భల్లా రేహిం మతవాలే। అల్లా సాహెబు మేరో సలాం। దేఖో యిరాజా సలాం। హిరణ్యకశిపసలాం॥ ౧॥ సాంగాంవే గోష్ఠితుమ చెబంగా శౌరస్తా బాలే। మంగళాంగే అవఘేన హీ పాలక తుమ చెసలాం॥ ౨॥ దితీకశ్యపతనూజ దివిజారిమర్దిశీద। హాదినాలుగు భువనంగళు అర్థి వియిరువో నిమగె సలాం॥ ౩॥ గరుడాద్రివాసునకు కడువైభీకర మూర్తి వని। ఖ్యాతిబరగిన సామీ సలాం॥ ౪॥

వ॥ సలాం సలాం అయ్యా స్వామీ దానవేంద్రా నన్ను పిలుపించిన కార్యార్థమేమో జెప్పవయ్యా॥ హిరణ్యకశిపునివచనము-ద్విపద.

ఓరిమాష్టికవర్యయుద్ధండధైర్య । మీరలనేకులమితబలోత్తములు । న
కొల్వులోనుండెనాశ్రయులకు । భీకరవృత్తిచెలిపుట్టించి । సురసిద్ధసాధ్యాదు
త్కులలుమదంబడచి । పరభయంకరుల వరిగినమీరు । అక్షోహిణీబలమందుల
వు । సూక్ష్మగ్రాహ్యుండ వేచూడ్డుననైన । బాలుప్రహ్లాదుని భయమునయుంబు
ను । చాలగాబాదీవింపుబదనకయున్న । బలమైనదంతిపదమునగట్టి । వలను
వద్రొక్కించిచంపరావోరి॥ మాష్టికునివచనము.

ఆలాగే చంపేనయ్యా స్వామీ దానవేంద్రా॥

దరువు- ఆదితాళము- రేగుప్తిరాగము

వినవయ్యా ప్రహ్లాదా । వితరణగుణవిబుధాహ్లాదా । దనుజేశునితో వాదా । నీక
తగదు నమ్మి బ్రదుపాదా॥ వి॥౧॥ హాటకనగసమధీరా । వరహాటకమణిగణహా
రాకోటిమన్మథాకారా ॥ దనుజకోటీశ్వరసుకుమార॥ వి॥ ౨॥ పిలిచి తెపలుకి
వదేల గంభీరజలధిగుణశీలవలదు సుమీ యిది మేలా వట్టివాదు లేలవర చెవా ! వి
౩॥ గరుడాద్రిశుని నీవు బలుఘనుండవనుచు బలేకను ! పరమపావనయీ తావు
విడిచి పద పదవయ్యా లేలేవు॥౪॥

ద్విపద॥ దానవాగ్రణిముద్దుతనయ ప్రహ్లాద । పూని జెప్పెదను సద్బుద్ధి
మార్గంబు । వినవయ్య పన్నుగా వినయప్రహ్లాద । ఘనుడైన హిరణ్యకశిపుని
బొగడు । పాలించు దనుజభూపాలుడు నిన్ను । చాల దివ్యజ్ఞానసరణులు విడువు
జలజాతదళనేత్ర సద్భక్తపాత్ర । కులదీప ప్రహ్లాద గుణజ వాహ్లాదా॥

ప్రహ్లాదునివచనము.

గీ॥ మాష్టికుడ నీవు వేమారుబుద్ధి । మార్గము జెప్పెదవు నాకె బద్ధమనం
చు । వాసుదేవుని వర్ణించువాడ నేను । యితర నామంబు బల్కను యిది నిజంబు॥

మాష్టీక-ప్రహ్లాదులసంవాదము॥ దరువు ఆది తాళము.

మా॥ యెంత జెప్పినవినవేల నాతో బల్ పంతములాడేవు ప్రహ్లాదా॥ ౧
ప్ర॥ ఓరి- పంత మాడుటనీ వెంత వాడవు నా । చెంతకు రావోరివింతగ॥ ౨
మా॥ యింత హఠమేల- హిరణ్యకశిపు నంతింతునం టేనిన్ను విడుతును॥ ౩
ప్ర॥ విడువకనన్ను నీవేమి చెసేవు రండగి మాష్టికుడా ఘనముగ॥ ౪
మా॥ ఘనమేమి యేనంగ కాలనినినుం గట్టవుడమివ్రొక్కింతు రా పన్నుగ॥ ౫
ప్ర॥ పన్నుగ నామైన కరిని ద్రొక్కించిన ని న్ని జంపుర శౌరినిజముగ॥ ౬
మా॥ నిజము బద్ధము నేజూడవలయును భుజగశయనుం నీజూ పుపొందుగ॥ ౭
ప్ర॥ పొందుగ నేను ముకుందుని పాదారవిందము లే సేవింతురా॥ ౮
మా॥ సేవింపమాకుల్లా చార హితము గాదు భూవరుని పేరుబొగడు రా॥ ౯
ప్ర॥ పొగడవాం టేబుద్ధిపొందదు నీనిట్టు తగనతగవు జెప్ప ర్రామ గా॥ ౧౦

మూ॥తగదటివానిన్ను దండించిచంపెనుదిగులుగల్గి బ్రహ్మస్థిరముగా॥ ౧౧
ప్ర॥దిగులేమిరాదుమఱితీనన్ను పాలింపఖగశైలవాధువికరుణారా॥ ౧౨

గీ॥మమఱతంటివిరానన్నుదోసమనక । మత్తకరికాలిగట్టినీమదమణం
తు।చూడునీనుబోచువాడెవడాడునేడు । దనుజకులహీనప్రహ్లాదధరణిలోన॥

వ॥ వినరావోరిప్రహ్లాదానన్నుమఱితియెంటివై నాచింతలేదునామ
దపుటేనుగకాలికి కట్టించిదోకిస్తావున్నాను నిన్నురక్షించేరక్షకుడెవడో
గూడరావోరిప్రహ్లాదా॥

ప్రహ్లాదునివచనము.

శ్లో॥శ్రీమత్పంకజలోచనంశుభకరంసీతాంశుబింబాననం । గౌరీశామ
రవందితంరిపుహరంకారుణ్యసింధుంహరిం । లక్ష్మీహృత్కమలారుణం గిరిధరం
లావణ్యభక్తావనం । వందేహంఖగరాజశైలనిలయంవైకుంఠవానంసదా॥

వ॥ హారేదీనదయాళో భక్తపాలన నారాయణాయనుచు నాకరి
దంతంబులబట్టిన కరిపృథివిపైబ్రాలెనంత కట్టికవాడు హిరణ్యకశిపుని సమీ
పంబునకేగియిట్లనియె॥

కట్టికవానివచనము॥

గీ॥ దానవాగ్రణీమనమదంతినేడు । ధరణిపైగూలెనికనేమి తగవుగల్గె
డు।బాలుప్రహ్లాదుదండింపజాలుమాట । ఆనతీయొసంగుమికవేరెనసురవైరి॥

వ॥ వినవయ్యాదానవేంద్రా మనమదపుటేనుగను ప్రహ్లాదుడుచంపె
నునింకనేమిసేయవలెనో సెలవియ్యవయ్యాదానవేంద్రా॥

హిరణ్యకశిపునివచనము.

వినరావోరి కట్టికవాడా యీసమయంబున ప్రహ్లాదుని మందరాచ
లంమీదనెక్కించిద్రోబ్బరావోరికట్టికవాతా॥

క॥ యిందరువినుడిపుడికమీ । రందరుగుమిగూడియట్టహాసముతోడన్
బొందుగమనప్రహ్లాదుని।మందరగిరిమీదనుంచిద్రోబ్బరయ్యా॥

వ॥ అనినదానవేంద్రుడాజ్ఞాపించినవారలెల్ల బాలుండైన ప్రహ్లాదుని
మందరగిరికిం దోడొనిబోయెడు వాతఁవిని స్ఫూర్తిమీర సుశీలాదేవివచ్చె
డువిధంబెట్లనిన॥

సుశీలాదేవివచ్చుట. ద్విపద-యదుకులకాంభోజి.

శ్రీకరంబుగసాంబశివునీదలంచి। ప్రాకటభక్తితోపార్వతిబాగడి। సం
పూర్ణచంద్రునిసమమైనమోము । యింపుగాభూతిరేఖేర్పడదీర్చి । కుంకు
మాక్షతలబలారమరుగాబేటి । పొంకమూపాపటపొసగంగదీర్చి । శిరమున
మితేంపుశేషభూషణము । లమదుగాశోభిల్లునహాసమమైన । జడకుట్టిసీమపై
చిందులుద్రోక్క । కడువేడ్కశబ్దింపు గబ్బిగుబ్బలకు । హాషణమిచ్చినరీతి
హారకమిళిత । వరమణీభూషణావళులుశోభిల్ల। కరములరత్నకంకణములుమె
లగ।హరిమధ్యమునవాలుబమరికెమీర। పదమునగజ్జలు పలుమారుమ్రోయ

కదనిసఖీమణులార మనీయముగను। తనుగొల్పి రాగనుదను జేశుడైన ।కనకకశ్య
పుడిదగ్గిరకు వేగమున - పసిబూని ప్రహ్లాదు పాలించు దేవ। యనిపలుకుచును
సుశీలా దేవివచ్చె॥ దరువు- ఆదితాళము.

యింమహాత్మ్యంమహా యమ్మలాలా. యింమహాత్మ్యంమహా యమ్మలారా
నాంమహీ హేమకశ్యపునియింతినైన దాననే వోకొమ్మలారా॥ ౧
కోరికమీరదితికి పెద్దకోడలైన దాననే వోకొమ్మలారా॥ ౨
శీలులైనవారిలో సుశీలాయందురెనాపేరు కొమ్మలారా ౩
కన్నులారా ప్రహ్లాదునికన్నతల్లినమ్మనే వోకొమ్మలారా॥ ౪
గరుడాద్రివాసునిసఖునకరుణకల్గిన దాననే వోకొమ్మలారా॥ ౫

దరువు- ఆదితాళం- శంకరాభరణము-

భళిభళి రేభళి రేశాబాసని - అళికులనిభ వేణిహంసగమనవచ్చె॥ భ॥
ఖళుకుముక్కర బెట్టి బెళుకుసొమ్ములుబెట్టి ఝళిపించెజడలను సభలోకివచ్చెని
లచె॥ భ॥ ౨ ॥ అళికులవేణిఅంబుజపాణి బలమైనహిరణ్యకశపునిరాణివచ్చె॥
భ॥ ౩॥ అండములేలేటి అసురునిసుతుడువై కుంఠవాసునికోరి చదువుటవిని॥ భ

సుశీలాదేవివచనము- ద్విపద- మాళవిరాగము.

ఓ రాక్షసేశ్వర వోప్రాణనాథ । వో రాజరాజేంద్ర వోదయాసాంద్ర
నీపాదపద్మంబు నెరనమ్మినాను । నాపట్లకరుణించినామన్నవినుము । కరుణా
పయోనిధీకమనీయరూప।నిరుపమమాధ్యుతనేత్రనిమ్మళలగాత్ర। దనుజకులాధీ
శతరణిసంకాశ।కనకకశ్యపనన్నుకరుణించుమిపుడు॥

ఓప్రాణనాథా- ఓదయానిధే పరమపురుషా ఓదానవేంద్రా

హిరణ్యకశిపునివచనము.

క॥ ఓలలనానీవిచటికి।యేలకనే తెంచినావు హితమతితోడన్ । బాలన్
దెలియగబల్కవే। బాళింబలహంసపద్మదళాక్షీ॥

వ॥ వినవేవోప్రాణనాయకి యెందునిమిత్యార్థ మిచటికివచ్చినావు
సవిస్తారముగా జెప్పవే॥ సుశీల హిరణ్యకశిపులసంవాదము-

దరువు- ఆటతాళం- హుసేనరాగము.

సు॥ దానవేశ్వర నేడుదయతోడనామనవిమానసమునందుమకుటావ
ధీర॥ హి॥ మకుటవపనులకుమికిలిరమణింపు వెకరసమైతేను వేధింతునే
దరి॥ ౨॥ సు॥ యెమరెవ్వరిలనీకునిజముగదైత్యేంద్ర ముదమునబ్రోవుమీ ముద్దు
తనయుని। ౩॥ హి॥ ముద్దుతనయుండయితే ముదితరోసత్రుని తద్దయువేడునే
[illegible]॥ సు ॥ దైత్యముచేసిపుండలచెననుచునాని శౌర్యులజాత్తం
బిసంపతగునా॥ ౫ ॥ హి॥ తెగదటివాధామున తనయుడనిజమైన పగవానిబో

గడితెమనవాడా॥౮॥ సు॥ పగవాడౌటకువాడే పాటినియెదుట తెగజూడఁజల
దింకర్థి౯విక్రముని హి॥ ౯॥ విక్రమమునవాని వేధింపదలతునే శుక్రాచార్యుల
మాటజులకనజేసెనే॥ ౧౦॥ సు॥ చులకనజేసినసుద్దులు పదినుంచిసకలకయింత
హారము పాలింపవలదు॥౯॥ హి॥ వలననొప్పుశౌరినిఁ దలంచి నాపేరుపలక
కుండినవానిప్రాణముదీతు॥ ౧౦॥ సు॥ [illegible] ముదీసి తేపలుకనాబాలుడుఆద
రించిచెప్పింపరాదా॥ ౧౧॥ హి॥ చెప్పించేటందుకుశక్యముగాదింకదండించే
టందుకుదయుర్యాపంతుండె॥౧౨॥ (హిరణ్యకశిపునివచనము,

వ॥ వింవేవో ప్రాణనాయకి నీముద్దుతనయుండైన ప్రహ్లాదునిచేత నా
పేరుచదివించు చదవకపోతే లెస్సశిక్షించెనని చెప్పవే ప్రాణనాయకి॥

సుశీలాదేవివచనము. అలాగే చెప్పేనయ్యా దానవేంద్రా॥

క॥ ఓసఖియావినవేయిపుడుకన్ । నాసుతుప్రహ్లాదువిలుదనయగుణశీ
లున్। భాసురముగరమ్మనుదా। హాసమ ఖీనిలవేణియంబుజపాణీ॥

వ॥ వినవేనోసఖీమణి నాముద్దుకుమారకంఠీరవుండయినప్రహ్లాదుడు
యెందున్నాడోతోడుకరావెసఖీమణి॥ (సఖివచనము

అలాగేతోడుకవచ్చేనమ్మాతల్లి-సుశీలా॥

క॥ రావయ్యాప్రహ్లాదా। వవేగసుశీలకడకు వెడుకలలరన్। గోవిందను
తసంభావిత। పావనసుతచక్రవర్తి పావనమూర్తీ॥

వ॥ వినవయ్యాప్రహ్లాదా మీతల్లియైనసుశీలాదేవినిన్నుశిజాగ్రతగాతో
డుకొనిరమ్మనెనుపోదాము రావన్నా-ప్రహ్లాదా॥ ప్రహ్లాదునివచనము

వ॥ అలాగేపోదాము రావమ్మాసఖీమణీ॥

గీ॥ శరణమమ్మాయమ్మశక్రారిరాణి । శరణమనుగన్నసౌందర
శాలి ధరణిలోవెలసినదనుజునికొమ్మ। శరణునీకుసుశీలశరణముశరణు॥

వందనమ్మాతల్లి వందనమ్మాసుశీల వరగుణశీలా వందనమ్ముసద
యానిదె వందనముసురేంద్రుకొమ్మవందనమ్మా॥

వ॥ పదివేలవందనములమ్మాతల్లిసుశీలా॥

సుశీలాదేవివచనము.

క॥ వర్థిలువర్థిలుబాలా। వర్థిలువర్థిలుచాలవరగుణశీలా । వర్థిలువర్థిలు
మాతుకల। వర్ధన ప్రహ్లాదతనయవర్థిలవయ్యా॥

పుత్రపౌత్రాభివృద్ధిగా చిరాయువుగావర్థిల్లురాకుమారా॥

ప్రహ్లాదునివచనము.

క॥ పనిబూనియిందువచ్చిన । పనియేమో చెప్పవమ్మబంగరుబొమ్మా
తనయా చెప్పెదవినుమన। దనుజేంద్రుసకీర్తిబాగదుశ్ధయవేడక॥

సుశీలాదేవివచనము,

వ॥ వినరా వోరి కుమారా మీతండ్రియైన దానవేంద్రునింబొగడి నన్ను రక్షించ రావోరి॥

ప్రహ్లాదునివచనము.

అలాగున్నసే- దీనదయాళో. భక్తపాలన - శ్రీమన్నారాయణా యనిచదివినానంమా సుశీలా॥

సుశీలాదేవివచనము- అట్లనిచదువవద్దు రా కుమారా.

ప్రహ్లాదునివచనము- శార్దూలము- దరువు- రేగుప్తిరాగము

అంమా శ్రీహరి పాదపద్మముల సేవానందు లెవ్వారికిన్ । పేర్మిం వెరోకనామచింతన మతిప్రీతిన్ పఠింతురే । తంముక్ దాము సుఖించు టెందుగల దేతత్వజ్ఞులెవ్వారు। లేరంమా హరి నీలసాగరుడంమా। కలుషముతొలగున మ్మా యీపలుకు నిజమంమా । పంపిన వేడుక సంమతిమీరనిజంబు శౌరి చరణములు గొల్వ సుఖంములు గల్గుగదా సుమా॥ సుశీలాదేవివచనము-

వోరిముద్దుకుమార నావచనముల్ నుత్సాహతం వింటివా ధీరుండైన హిరణ్యకశిపునిం దీవించి రక్షించురా మేరంమీరుట భావ్యమా వలదు రా మేలెంచి నామాటనైకోర కోటిమన్మథాకారా కాంచనశైలధీరా నవమోహనశృంగారా శరనిధిగంభీర దనుజపరివారదయార సపూరవేడుకలు మీర శుభమునైకోరా॥ ప్రహ్లాదునివచనము.

అంమా నీపదమాన తథ్యము గనాయాంతర్యానప్రాంశమున్ । సంమోదంబున చక్రిచింతనసుధాసారంబు ఘోరంబు గా । నెంమిక గ్రోలక మానమన్నివగలన్ నివేంతబోధించినా సంమతముగ ప్రేమగం మనీకిది గొప్ప మొక్కరానంమా ముంమాటికి। యంమజల్లనంమరాదు భవంముపొంముపొసొంము నిజంముగ సమ్మతముగ ప్రేమగంమ॥ సుశీలాదేవివచనము.

ఓగా మెరుకుమారు వావిను। ప్రహ్లాదాఖ్యరత్నకులా । బారంబారగ సేయగాదగదు రాసభ్యుల్మనింనెంతురా । శౌరింగోరుట మానరా దనుజరాజ్య శ్రీప్రభావంబు నైకోరా హాటకశైలధీరా । సద్గుణాలంకారా సుందరాతీతాకారా । హరకీయుక్ల గుసవారి పదవి వెమారుగోరి నీవారిమతము చేకోరా హాటకశైలధీరా॥ ప్రహ్లాదునివచనము.

యేలానన్నిటు సారెసారెకును దైత్యాధిశునామంబెబల్ । హేలంచు బలేవంకు మీయనిన నామీద గటాక్షించినన్। బాలించె పరమాత్ముగొల్చెదను నీపాదంబుపైయానను । శ్రీలాసౌందర్యగుణశీలాహాటకవర్ణ చేలా। సన్మునిపాలా। భూషితవైమలద। నంజభూపాలుని గొల్వ విశాల సుఖములను బాలగొనుము సుశీలా॥ సుశీలాదేవివచనము- ద్విపద.

యేలరా ప్రహ్లాదయిటువంటి చలము నీకేలరా బాలుడా యీచలముమ
ద్దుపుత్రుడాపసిబాల బుద్ధినీవుండు । శత్రులనామంబు సాధించవద్దు తండ్రి
మాటలునీవుదాటుదోషమని పుండరీకాక్షుఁబొగడంగవద్దు । కటకటా అగ
చాట్లుకన్నులజూడ । నిటువలెహటము చెల్లించగవద్దు । మౌనముగానుండుమ
వధినీకేల । దానవేంద్రునిమాటతగనమ్మినుండుము । కానివానితోనింతకై క్రి
యాంబేల । నేచెప్పినబుద్ధినిమదినుంచు॥

వ॥ వినరావోరికుమారా సంతోషకరంచేత దానవేంద్రునికితీర్చబోగ
డరాకుమారా॥ ప్రహ్లాదునివచనము॥

సీ॥ అంబరోవినుము నీకడనెల్లనేలనేనంబితి నఖిలాండనాథునేను।
శుక్రగురువులునన్నుసొంపుగాజదివింప చక్రహస్తుపేరు చదివినాడపరనాము
మేనన్నుపటియింపుమనగాను స్థిరముగాహరియనిచదివినాను । తండ్రీనన్ను
బిలచితనపేరుచదువుమనకుండలాభరణమునిగోరినాను । యాలనేవట్టిభ్రమలు
నీకేలనంమ।చాలగాశ్రీహరినిగోరిచదివినాను । చిన్నవాడనినీవుచింతింపవలవ
దంమ।రమణనన్నేలునారాయణుండు॥

సంశీలాదేవివచనము కంబాధాజాలు- రేగుప్తిరాగము

ఘట్టించితండ్రీవలదని । దిట్టతనంబునసంవిష్ణుదేవుడటంచుఁ । వట్టిభ్రమలేలబు
ట్టైను । కట్టానానోముఫలముగదరాకుమారానివలబుద్ధిగలవదేరా । మదిమ
దినుండెడుర్మదమున । రాజ్యసంపదలకుదూరమైనదలవయ్యోయ్యోగదరా॥

ప్రహ్లాదునివచనము.

జననీశ్రీహరిపదయుగ । వనజంబులునమ్మికొలుచువారికిరాజ్యంబును
తుచ్ఛసంఖము లేటికి । ఘనికోదవనియుక్తలిట్టుపలుకగమేలా యీరకెనాతో
వాదునికేల । జలజభావదిజజరులికునైనా తెలియగరానట్టిదేవునిచులకగ
పలకగమేలా సంశీలాదేవివచనము.

పాత్రీకవినుప్రహ్లాదుండ। శత్రులనామంబునివుసాధించకుమీ।ధాత్రిని
చేటికిచలములు । పుత్రుడనామాటవింటెపుణ్యముగలుగు నీకునురాజ్యచిన్నె
లెగల్గు। చిన్నవాడనినేనుమెన్నోవ్రతములుజేసికన్నతండ్రినీయన్న బుద్ధులు
వింటె।పుణ్యామెగలుగు॥ ప్రహ్లాదునివచనము.

అంమరోవినునామాటలు యింమహిభువనములనెల్ల నేలినదేవుఁబ్ర
హ్మేంద్రాదులుగొల్తురు । నంమినవాండ్లనుబ్రోచునారాయణుండైశ్రీనారి
నామహారాజునుజైనారదమునిసిస్సురుబత్తిరాబ్ధిశయనునికోఁయున్నవారికో
రెక్కలీడేర్పునునారాయణుడే॥ సంశీలాదేవివచనము.

క॥ గురుశుక్రాచార్యులవా । రెరుగించినచదువుచెప్పవినకనుపిత్రుఁ।ని

తతముశతప్రాయము । హరియనిచదివేవనీకు అహిత మోయన్నా । హరియ
నెదీహితము గాదన్నా నెవరుగ నిజంబ్రడీనిన్ను చదువుమనగ వనజాక్షుడను పేర
ప్రాహించి చదివెదివి। అహిత మోయన్నా॥ ప్రహ్లాదునివచనము-

క॥ మొక్కఁడిగురువులువారొక । రకరఁసుపేరు వనినన్నావ్రాయుచునిరి
గా। చక్కఁగహరియనిచదివితే। గ్రక్కున మోక్షంబులిచ్చు గదవంబువినవె వా
హడిచి త్రగించుకొని వెసతతము శ్రీహరిధ్యానము చేసితె పతితులైన ముక్తిపా
వములను జేసుగద వంబు వినవె॥ సుసీలాదేవివచనము.

క॥ బాలా నేనినునంబుయుంటిగద రా పంతంబుచేసేవు రా। చాలాపి
వనకుంతుఁ పలుకఁమన శ్రీస్వామిని పటింపంగనీకేల । అతనీలోపా జేల జెజ్జినవి
జున వేలా । హాటము జేయమేలా మేలిమీ గాభువి నేలుదువనగను ఆలుమ గదుని
న్నుకోరియు .టిమి దేలా అతని వాదు యేలా॥

ప్రహ్లాదునివచనము॥ ద్విపదార్ధ రం- రేగుప్తి రాగము॥

తల్లినీవింకేమితగవు జెప్పినను । మొల్లము గావిందు మోహన గాత్రి। రా
జసేంద్రుని పేరువ్రాసిచదివినను। మోక్షము లేంచుమాదిశరో దెలిసి। కైవల్య
పంపూదము గావలసి। పదునాల్గుభువనముల్పాదించె సద యుని పదముల్పొంద
గా బట్టి సేవింతు నేమాదిత॥ సుసీలాదేవివచనము.

తనయుడ ప్రహ్లాదద యింత లేక । పనిబూని నా మాట పాటింప కెల్లి
మి-అరుదైన యుక్తిదివ్యజ్ఞానములను । పరికించుట కజాలి పనిబూని నీవు పాలెదు
నా తోడ నాటిబలేఁవు । నెనరింత యును లేక గొనకొనిసివు। మానవాలకించవు ను
దిపించుకై నా పనిబూని నీవు॥

కర మొప్ప పద్మజాఘునత పార్థించి పరశక్తి మొప్పించివరము చేకొం
టీరు పమానమై యిన్నసూనుసిగ । పరగగ నేకంటి భాసురముగను। సదు క్షి
మనోల్లాసుని గాను । వాసిగగ హిడాంద్రవానునిసఖునివిలాసము చేదరహాసముల
సిన్న భాసుర ముగను-

వ॥ విని హారికుమారా ఓప్ప మోహిరణ్యకశ్యపాయ సిద్ధుని వ్రా
సిదదవ గాతు గా ప్రహ్లాదునివచనము-

వ॥ అలాగేటన్న మోహరాయకాయనిపలేఁదెకాని యితర నామం
బుపలేఁ దిలేదమ్మా సుసీలా॥

సుసీలాదేవివచనము ద్విపద॥ మారువ రాగము-

శివకటాక్షంబునుస్థిరముగాగల్గి .. నయము గాయిలాగునడిపింపదగు
నంద నాదుశిఖ్యబాహాడు సేయరు మి- జడదనశీతలకాత ప్రహ్లాద-అతఁడు జెప్పి
నమాటలతిగడవకిపుడు - మతిగల్గియోంనుమీ నహిలోనతండ్రి- నేమపలికఁన

మాటవినకుమిత్రుడ- అతడు జంపినం జెహరి యేమి చేసు॥

సుశీలా ప్రహ్లాదుల సంవాదము- దరువు- అట తాళము-

సు॥ యేలరా ప్రహ్లాదబాల। శీలమైన దైత్యకుల। శీలము విడువకురా యా॥ ౧॥ ప్ర॥ శీలము విడువ నే తల్లి। నీలమేఘశ్యామునికు। లీలలు మేలుగా॥ సు॥ నన్ను కన్న తండ్రి కరుణ మీదా। పన్నగా మీ తండ్రి నామం। పలికి నన్ను రక్షించుమి రా॥ ప్ర॥ ౨॥ నన్ను బ్రోచువాడు భక్తపన్నగశయనుడు దేవుడు గాని। నన్ను గాంచ వేరే నన్నుగా॥ ౩॥ సు॥ తల్లి తండ్రి మాట మీర। పల్లవాధర భాగ్యము మాకు మొక్కటే గాదే ము॥ ౪॥ ప్ర॥ నా తల్లి తండ్రు లెవరు లోకనాయకుడైన సత్యైకదేవుడే గతి గాక నుండు॥ ౫॥ సు॥ పుత్రుడవని యిన్నాళ్లు పెంచిన। గోత్రమె అభివృద్ధి జేసె। మాత వినుమి బుద్ధి ౬॥ ప్ర॥ నీ పుత్రుడెవ్వడిలను। ప్రకటంబుగట్టి భ్రాంతు లెయ్యారకె యున్నవె॥ ౭॥ అయ్యయ్యో నిర్మోహి నీవు వేయి జెప్పిన వినవు నీకు వెర్రి యెక్కె డక్కెరా॥ ౮॥ ప్ర॥ నేను వెర్రినైతె నేమి శ్రీ మీరగరుడగిరిధాముని కబంటు నే॥

సుశీలాదేవి వచనము-

వ॥ వీన రావోరికుమారా నా మాటలు విని ఓన్నమో హిరణ్యకశ్యపాయ సిద్ధమని పల్కరావోరికుమారా॥

ప్రహ్లాదుని వచనము-

క॥ తల్లి నగరికి జనుమీ। వుల్లము రంజిల్ల దైత్యుడుగ్రతననుమే। వల్లనుమ్మతి గావించునా। వుల్లాబ్జ నళాక్షి పరమ పురుషుం డుండన్॥

వ॥ వినవమ్మా తల్లి సుశీలా ఓన్నమో నారాయణాయ యని పల్కె దేకాని యితర నామంబులు పల్కెదిలేదమ్మా నీ నగరికి పోయి రావమ్మా సుశీలా॥

వ॥ అనిన సుశీలాదేవి దానవేంద్రుని సన్నిధానంబు జేరి యిట్లనియె॥

సుశీలాదేవి వచనము-

దరువు ఆది తాళము- పంతువరాళి-

ప్రాణనాథా పాలించు మగుణాఢుడ నికోపము సేయక - నా ప్రాణనాథ పాలించు॥ ౧॥ శూలికృపను మన బాలుడై వెలసిన బాలవానిమెడ సదయహృదయుడై॥ ప్రా॥ ౨॥ చూడగను వెర్రివాడయి యున్నాడు వాడి చూపులవాని వేత సేయక॥ ప్రా॥ ౩॥ నయముగ గరుడాద్రినాథుని సఖుతో వెదయు జూడుని దయ జూడకనా॥ ప్రా॥ ౪॥

వ॥ వినవయ్యా దానవేంద్రా ప్రహ్లాదుడు చూడగా వెర్రివాడయినాడు వీని సంరక్షణ సేయవయ్యా స్వామీ॥ వ॥ అనిన నా హిరణ్యకశిపుండిట్లనియె -

హిరణ్యకశిపు వచనము-

ద్విపద॥ యేల నే పారకు యేలనాగ నీవు। బాలుప్రహ్లాదుని పాలింపు మనుచు। వాదంబు సేయ పల్కెవువాడు। కోపము లిమెవ్వరికొడుకని కేల। మన

తనయుండయి తెమన మాటవినక । గొనకొని సఖ్రిలగొల్చినెవాడు। వానిన్ని
నీకింత వాంఛ యేమిటికి। మానుము యబల యేమార్గమునవైన । వుపవాసముల
బెట్టియురుశక్తి గొట్టి। చపలాక్షీ వాని నేజంపుటనిజము॥

వ॥ విన వమ్మో భామాలలామా ప్రహ్లాదుని సకలమాయోపాయముల
చేతను న్నంపెడెసిద్ధము యికనగరికిపోవే॥

అనిపల్కిన సుశీలాదేవి మందిరంబు కేతెంచుచునిట్లనియె॥

సుశీలాదేవివచనము దర్వు-పున్నాగ-ఆది-

అయ్యొయ్యో చంద్రశేఖరా । ఆబాలునీమీద చాలానెయ్యముమారహా
రయింక యునలేక । నిజ్జరారాతిబల్మి నేడు నయ్యయ్యో॥ ౧॥ సుతుడని నేయి
న్నాళ్లుమనిమత్నహించియుంటి॥నయ్యొయ్యో ॥ ౨ ॥ నిమోఘమహాదైత్యునినంబు
యీకమణము నెజూడగలిగె॥ నయ్యయ్యో ॥ యెంతైనా నావలెనుభేదాము
దినవారలుగల రేనేడు॥అయ్యొయ్యో॥ ౩॥ కరుణతో నామాటవినకి హారహార శివ
శివగరుడాద్రివాసునినంమి॥అయ్యొయ్యో॥ ౪॥

వ॥ అని పలుకుచు సుశీలాదేవిమందిరంబున కేతెంచుచుండ పరిచారం
బులు ప్రహ్లాదునకిట్లనిరి॥

క॥ వినవయ్యా ప్రహ్లాదా। యనిమిషరిపుడిపుడు మందరాద్రియనుంచిన్
నినుపుడమిమీదద్రొబ్బగ । పనిచినవచ్చితిమి వేగపదయికగిరికిన్॥

వ॥ వినవయ్యా ప్రహ్లాదా ఓన్నమోహిరణ్యకశ్యపాయసిద్ధమని పలుకుమఅ
ట్లుపలకకుండినని న్నిదె మందరపర్వతంబెక్కించి క్రిందద్రోసెదమని పరిజనంబులా
ప్రహ్లాదుని మందరాచలంబెక్కించుచుండు సమయంబున ప్రహ్లాదుండిట్లనియె॥

ప్రహ్లాదునివచనము దరువు అటతాళము.

మందరగిరినుంచి మహిని ద్రొబ్బగా శ్రీనివాసా ॥ దనుజబృందములున
న్నుపిలువగవచ్చిరి శ్రీనివాసా॥ ౧॥ బాలుడయితగో పాయ ముతెర్తుగ శ్రీనివా
సా। భక్తపాలసద్గుణజనోల్లాస కేశవ శ్రీనివాసా॥ ౨॥ కంటకుడగు దనుజకంఠి
రవుడు శ్రీనివాసా। కింకరు లెంతలు సేయిగడగి ద్రొబ్బించిరి శ్రీనివాసా॥ ౩॥ భాశి
సురగరుడాద్రివాసా శ్రీహరే శ్రీనివాసా । దరహాసముఖ జనోల్లాస కేశవ శ్రీని॥

భటులవచనము.

అట్లనతగదు ఓంనమో హిరణ్యకశ్యపాయ సిద్ధమనిపలకవోయి
ప్రహ్లాదా- పలుకకపోతే మహాశస్త్రసైంధవులలో బ్రొబ్బెది నిశ్చయమని
తెలిసి పలకవోయీ॥ ప్రహ్లాదునివచనము-

అట్లనతగదు ఓంనమోనారాయణాయని పల్కెను రావోరి॥

స్తోత్రం ॥ హారే ఓంనమోనారాయణా శ్రీపదకమలాండకోటి బ్రహ్మాం

దనాయకా ఆదిమధ్యాంతరహితా అనంతావతారా అచ్యుతానంతా అనాథరక్షకా ఆపద్బాంధవా ఇక్ష్వాకు వంశాబ్ధిచంద్రా యిందిరావదనకమలేందిందిరా యినకులాగ్రణి యిందీవరదళనయనా నృపేంద్రా నృగ్రావతారా ఊర్వశినాట్యామోదా ఊర్ధ్వలోక పాతాళాది చతుర్దశభువనస్థిత మునిజనవంద్యా రూపవిభవలావణ్యా రుక్మిణీమనోహరా యేకాదశీ వ్రతనిష్ఠా గరిష్ఠా యేకాంత సేవానుమోద ఓంకారరూపా కపటనాటకా కలుషభంజనా కమలనయనా కమలామనోహరా కరుణాపయోనిధే కంసాసురశిక్షా ఖేచరాదిదుష్టరాక్షససంహారా గజరాజవరదా ఖట్వాంగవరదా కమనీయరూపా చారుమకుటా చంద్రవంశోద్భవా జలజనయనా ఝుణిఝుణత్కారనూపురా జంభారివినుతా మార్తాండతేజా తాటకీప్రాణాపహారా తరుణికులోత్తంసా తామరసగర్భాద శరధనందనా దశావతారా ధరణీధరా ధర్మచరితా ధనదానమోదా నారదవర్ణ్యా నవనీతచోరా నవ్యభూషణా నారాయణా నరసింహరూపా నగరాజమందిరా పరమపురుషా హరే కోదండదీక్షాగురో గోవింద గోపాలా గోకులసంచారా హరేమాంరక్ష దీనజనసంరక్ష పుండరీకాక్ష శ్రీమత్ లక్ష్మీనృసింహా రక్షమాంరక్ష మమదేహికరావలంబం॥

భటులవచనము॥ అట్లనబడు ఓంనమోహిరణ్యకశ్యపాయ సిద్ధంని పలికితే సరి లేకపోతే యీమందరపర్వతంనుంచి ద్రోస్తేదే సిద్ధంని తెలిసి పలికేవో యీ ప్రహ్లాద ॥

ప్రహ్లాదునివచనము-ద్విపద- అసావేరిరాగము.

శ్రీరమాలోలయాశ్రితజనపాల।నీరధిగంభీరనీలాకార । కారుణ్యరసపూరకలుషనివార।వారణభయహార వైరిసంహార । ధారాధరశ్యామదానవభీమ । భీమవందితరామభృగుసుతరామ । కామజనక రామ గరుడాద్రిధామ। క్రూరదైత్యునిభాధకృత్యంబులను । వోర్వలేకను నేను ఘల్లంబునందు। నీపదద్వయవరనీరజంబులను । యేపట్లను తలంతు। నింతియే కాని । కాపాడవయ్యాయోగజరావరద । ముక్తిదాయకజగన్మోహనాకార రక్తినేనన్నేలురక్షోవిదార । యితరులెవ్వరులేరుయిదినిశ్చయంబుగతినీవెయనుచు నిక్కముగభజింతు। భక్తలవత్సలభూరిభవరోదవైద్య।ముక్తిదాయకజగన్మోహనరూప్యా యోదీనసంరక్షయోపంకజాక్ష । యోమజనవిహగయోజగద్రక్షరావయ్యా గోవిందరాచిదానంద। రావయ్యామాధవారారనాతండ్రి॥

వ॥ రావయ్యా నన్నురక్షింపనరహరి మాకే దీనదయాళో శ్రీపదవి లాండకోటి బ్రంహాండనాయకా నారాయణా అనదశాసాయితరనాహం

బలవంతుఁడీతఁడయ్యా మంత్రిశేఖరులారా॥ మంత్రులవచనము.

అట్లంతగదు ఓం నమో హిరణ్యకశ్యపాయ సిద్ధమని పలుకవోయీ స్వామిప్రహ్లాదా॥ ప్రహ్లాదునివచనము.

దండకం-ఆసావేరి.

శ్రీమద్రమామానినీమానసాంభోజమిత్రా మునిస్తోత్రపాత్రా లసత్స్వర్ణసుగాత్రా విశాలాబ్జనేత్రా సుచారిత్ర మూర్తియై కీర్తనే ప్రస్తుతిం జేసి మోదంబునుం దక్క ఖేదంబు వారించి ఖేదంబుగా జూడంగ తోడునీ దైక్యపం జూడుమో దేవదేవేశ హో పావనాకార హో సింధుగంభీర హో మందరోద్ధార నారాయణా అత్యంతరక్షా వనీభక్తచింతామణీ బాలుడై బాలనివాడ నానన్ను కోపాన యీశైలమెక్కించి ద్రోబ్బంగబల్ రక్కసుల్ బంపితో పాధురక్షా కటాక్షించి రక్షింపవే శౌరిగోవింద గోపాలవిష్ణో హృషీకేశ దామోదరా పద్మనాభాచ్యుతానంతరూపా నమస్తే నమస్తే నమః॥

వ॥ హా రే హోం నమో నారాయణా దీనదయాళో పద్మనాభా॥

దరువు - ఆదితాళము.

కరుణాంబుధి కమలాహృత్కమలారుణ మూర్తే । పరిపాలయ గరుడాచల శిఖాసహరనయనా॥ ౧॥ పురుషోత్తమ భువనావన పురుహూత వినుత మాం । పరిపాలయ గరుడాచల నరకేసరిరూపా॥ ౨॥ గరుడధ్వజ కమలోదర కనకాంబరధర మాం । పరిపాలయ గరుడాచలవర కేసరి రూపా । ౩॥ గుణ రంజన కురుభంజన కుముదస్తుత హరి మాం ఉరగాధిపశయనాచ్యుత ధరధర హరి మాం॥ ౪॥

వ॥ హా రే దీనదయాళో నారాయణా యని యివ్విధంబు నుతింపుచు నిర్భయుండై వెలుంగుచున్న ప్రహ్లాదుం జూచి భటులెల్ల విస్మయంబు నొందుచు హిరణ్యకశిపుకడకుం జేరి యిట్లనిరి॥ భటులవచనము.

గీ॥ అసురనాయక ప్రహ్లాదు మనమరనివుడు । మందరా మెక్కించి మహి నిడొడ్డ। చెరుంలో పలద్రోబ్బిచ చావులేక। దనరుచున్నాడురవి గయదార్ఢముగ నూ॥ వ॥ వినవయ్యా దానవేంద్రా ప్రహ్లాదుని మందరాచలంబుమీదనుంచి ద్రోసినను చావులేక కోటిసూర్య ప్రకాశముగా వెలుగుచున్నాడయ్యా స్వామీ॥

హిరణ్యకశిపునివచనము- దరువు- ఆదితాళము.

యేమి సేతు వీని జంప యెన్నెన్నో యత్నములచే దావెతూరు జేసిన వాడు వెరవడు నా పేరంటేను మనడు॥ యే॥ మడమీదను నెక్కించి మేదినిపై ద్రోబ్బనోటను వాడు పృథక్కుంతైనవిడువాడు॥ యే॥ ౨॥ భూరగజము చే ద్రొక్కించిచి ఘోరమకరాకింపసన్నదూ రాడు పరుల జేరడు॥ యే॥ ౩॥ మందరాచల

మునుంచి శుహానిదొడ్డవరుల ద్రొబ్బికందాదుభీతింతైనబుందాడు ॥ దే ॥ ౪॥ కడగి కాలయముని భాధకయినతనసూనయింతయిన ఝుడియుడు నాపేరం బె నుకువాడు ॥ దే ॥ శాంకముగనున్నాడుగరుడాద్రివిభునికివెమారు కింకరు డై-అసహాయునిశ్శంకుడై॥ దే॥౬॥

క॥ యీమాడిగానున్నవానికి। యేమికసేయంగవచ్చునింక్కనమీరుక్। వేమారువిషధారలచే పాములగరపించివానిబాధింపరయా॥

గారడివచ్చుట ॥ క ॥ చంకలపాములబుట్టయుపొంకముగాజీగొని బుర్రకరమునక్ వంకరపాగనుజుట్టుక । కింకరులహో యనగగారడీడే తెంచెక్॥

దరువు- ఆదితాళము- తోడిరాగము.

వచ్చేపాములజోగి - వైభవముతో వచ్చేపాములజోగి - పచ్చనిజీనగొని హో చుసుచుచుండీని॥ వ॥ ౧॥ చంక పాములబుట్ట బెట్టుక తలను - వంకర పాకజుట్టి బింకముగాగద్దతోకెలు. తలనుజుట్టి ॥ వ ॥ వారజాళ్ళలజూచుచు । కూర్చుం డిపలుమారు పైకిలేచుచూకోరమీసముదిద్దుకొంటూగంభీరుండై ॥ వ ॥ కన్ను లిప్పిగ పుడుసభలనట్టెగాంచి హెచ్చరింపుచు - పన్నగసముదయము బట్టు కొనుచువేడ్క॥వ॥౪॥ వైనతేయాద్రీశునిదాసుడయినమానిమునోల్లాసుని- పూ నిహింసలుసేయుబుద్ధిగలిగినవేట్క॥వ॥ కటికవానివచనము-

ఓరీ గారడివేదేశమునుంచివచ్చినావో చెప్పరావోరి॥

గారడివానివచనము. అలాగే చెప్పేనయ్యాకట్టికసామి

అంగ వంగ కళింగ కాశ్మీర కాంభోజ - కుకుర - కొంకణ టెంకణ - మొ దలయినచెప్పన్న దేశంబుల నెరుంగుదునోయీకట్టికసామీ॥

కట్టికవానివచనము-

ఓరీగారడి! యిన్ని దేశాలుచూచినవాడవునీకేమివిద్యలువచ్చునో। చెప్ప రావోరి॥ గారడివానివచనము.

అగ్ని స్తంభన-జల స్తంభన-వాయు స్తంభన-ఖడ్గ స్తంభన- ఆకర్షణ- ఉచ్చాటన - యింద్రజాల - మహేంద్రజాల - మణిమంత్ర - మణితంత్రసిద్ధ క్రియ- నాధక్రియ- పరకాయ- ప్రవేశంబుమొదలయిన చౌషష్టివిద్యల నెరుం గుదునోయికట్టికసామి॥ కట్టికవానివచనము.

యిన్నివిద్యలు నేర్చినవాడవుసరె మాదొరయైన దానవేంద్రునిసన్ని ధానమునకువచ్చేవేమిరా గారడి॥ గారడివానివచనము.

అలాగేవచ్చేనయ్యాకట్టికసామి, దరువు-ఆదితాళం-నాదనామక్రియ.

వినరా దానవేంద్రమా విద్యచూడుమిఅహొూద డయిననుసమస్త ర్ధ ములుతెచ్చిచానుచూడుమిదిగో॥వి॥౧॥ సర్పములకుకట్టకట్టనేర్పుతెల్లమెరుగు

మను। వారెవ్వరుమీరయినిపనుల గూర్చ్పడా చేగూర్చ్పడా హా॥వి॥౨॥ కంచిమొ
దలగుపురములు పాలించు రాజులకెల్లను। మంచికుశాలు జేసిమించివచ్చినాను
చూడుము॥వి॥౩॥అగ్రములకు మేఘైపగరండాద్రి కేగవేటకునుబల్కి। భద్రమైనక్రియలు
దైస్తిపాత్రి పంట్ర చూడుము హా॥

వ॥ ఆహా స్వామి దానవేంద్రా నన్నుపిలుపించిన కార్యార్థమేమో జెప్ప
వయ్యా॥ హిరణ్యకశిపునివచనము.

క॥ రారావోరి గారడి। కోరామెచ్చిరందు గొబ్బుననిపుడున్ సారె
కుతనయుని చేతను। పేరుంజదవించవగ్యభీకరమొదవన్॥

వ॥ వినరావోరి గారడీ యీబాలుడయిన ప్రహ్లాదుని చేత నా పేరుం చది
వించదవకబోతే మహావిషముగలకర్కోటకుని చేత కరపించరావోరి॥

గారడివానివచనము॥ అలాగే కరిపించేనయ్యా స్వామీ దానవేంద్రా॥

గారడి- ప్రహ్లాదుని సంవాదము.

దరువు-ఆదితాళము- సౌరాష్ట్రరాగము.

గా॥ బాలరారా భూపాలుడు నిన్ను బాధింపననుపంపెను॥ బా॥౧॥
ప్ర॥నన్ను భాధింపనీ వెంతటివాడవు। నీకన్న హెచ్చునకోరా గారడి॥ ౨॥ గా॥
హెచ్చుతకుచ్చవలెంచ వెంతటివాడవు పచ్చని పాముల చేగరపింతు॥ ౩॥ ప్ర॥ ప
చ్చనిపాములు పసిరికె పాములు ఇచ్చటెవ్వరినికరచీనిరా॥ గా॥ క్రొవ్విన శేషు
నిగొబ్బునవిడిచి తేనివ్వటిల్లగ నేడుచూడుము బాల॥ ౪॥ ప్ర॥ శేషునిరూపము
చెలగిధరించిన శేషుని మెరుగుదు గారడి। ౫॥ గా॥ నాగులవిడిచినన థిక మోద
మునను నిను బాగుగ కంపింతు బాల॥ ౬॥ ప్ర॥ నాగులువిడిచి తే నాకేమిరా భయము
నాగాంతకునే నెంతు గా॥౭॥ గా॥కర్కోటకుని దెగరపించేరా నిన్ను మార్క
వాడెవ్వడురా బాల॥౮॥ప్ర॥ కర్కోటకుని బట్టి ఖండలు తినువాడు అరుణ సార
థిరా ముఖుడు॥ ౧౦॥ గా॥కాళింగుని చే కరపించెద నిన్ను కాచెవాడెవ్వడో బాల॥
౧౧॥ ప్ర॥ కాళింగుని బట్టి గర్వమణించిన కాళింగపతి నేనంమితి॥ ౧౨॥ గా॥వా
సుకి విడచి వరశక్తిని బట్టి గాశిగావించెద చూడురా బాల॥ ౧౩॥ప్ర॥ వాసుకిమ
న్దరవంగిరి చెంతను గాశిజెందిన వార్త వింటివా॥ ౧౪॥ గా॥తక్షకదంష్ట్రానలము
నని బట్టి దగ్ధము జేసెను జూడుబాల॥ ౧౫॥ ప్ర॥ తక్షకుని బట్టి దగ్ధము జేసిన ధన్యు
డు జనమేజయుడు గా॥౧౬॥ గా॥ అన్నిటికన్న యెరవులు జెప్పేవు పన్నగ విడచి
తి పాముల॥ ౧౭॥ ప్ర॥ పాములవిడచితే భయమేమిరా ఖగపర్వతనిలయుడే
దిక్కురా॥ గారడీవానివచనము.

క॥ వినవయ్యా ప్రహ్లాదా। పనిబూని విషాగ్నిగల్గు పాముల జేతన్। నిను
కఱపించెద నేటికి। వనజేంద్రునికీర్తి బాగడుత ద్దయు వేటకన్॥

వ॥ వినవయ్యా ప్రహ్లాదా దానవేంద్రుని కీర్తిఁబొగడు పొగడకపోతేను మహావిషముగల కర్కోటకాది సర్పములచేత నిన్ను కరపించద జూడరావోరి ప్రహ్లాదా॥

ప్రహ్లాదునివచనము.

క॥ నీవంటిజోగులెందరు। యీ జరకే తెంచినన్నుయింతహింసల్గా। వించి మోసపోయెరి । నీవేళఁ వచ్చినావునిజూడపోరా॥

గారడివానివచనము-

క॥ నీచావునీయంటిపినీ । వాచాలత్వంబుచూడఁ గలయువటందుఁ ।తో చినపాములవిడిచెదరా చావ్యకనిన్ను బ్రోచెరతుడెడఁడో॥

వ। వినరావోరి ప్రహ్లాదా నీవు దానవేంద్రునికీర్తిఁ బొగడితేనేసరి లేకపోతె మహావిషముగల పాములచెతకరపించెదచూడరావోరి అనుచు సర్పంబులవిడిచినా॥

ప్రహ్లాదునివచనము.

దరువు-అటతాళము-మెదుకులకాంభోజి.

పన్నగానీపదపద్మమునమ్మితి పన్నగాశనా । ఆపన్నశరణ్యావో పావనాకార పన్నగాశనా । నీపాదపద్మము నెరనమ్మియున్నాను పన్నగాశనా పాములజంపినఁ పాలనశేయర పన్నగాశనా । పాపము లెరుంగను పవనమూర్తిఁ పన్నగాశనా। వాడుపాములదెచ్చినఁ బాధసేయగడగె పన్నగాశనా॥ప॥ పక్షికులాధీశ భక్తమహోల్లాస పన్నగాశనా । సుజవపక్షువైన తేహపాపవిమోచనపన్నగాశనా। ఉరగయక్షకింపురుషాదీవందిత పన్నగాశనా। గరుడాద్రివాసనన్నుగావుబ్రోవు పన్నగాశనా॥

శ్లో॥ నారాయణపదాంభోజ రథీకృతమహాభుజం । కశ్యపశ్యతనూజాతంవైనతేయంనమామ్యహం॥ కుందెందువిశదగ్రీవం ప్రసన్నవయనద్వయం రక్తవర్ణంవిశాలాంగం॥ వై॥ తృణీకృతేంద్రదంభోళి సర్వపక్షీంద్ర మావ్యాయం।నిజర్క రేంద్రసుతందేవం॥ వై॥ గరుత్మాంతంమహాత్మాంనంకంజలోచనవాహనం।తృష్ణాభిలాషదాతానం॥ వై॥ భక్తావనమనోల్లాస మాశ్రితానాంసురద్రుమం।హిరణ్యగర్భసంస్తుతం॥ వై॥

ఉ॥ ఓమహానీ తురూపవినువుల్లమనంభజియింరిచివేడెదఁ । వేమరుగారడిడుబహువేతలునాయడసేయబూనినా । డామికనేమిసేతుమరి యిందులకుంజనుదెంచిదుష్టపా । పాములసంహరించినను పాలనసేయవె పన్నగాశనా॥వ॥ హరేఓన్నమోనారాయణాభక్తపాలనాదీనదయాళోయీదుష్టమైనపాములసంహరించినన్ను పాలనసేయవయ్యామహానుభావా॥ వ॥ ఇవ్విధంబున వేడుచుండ నాపాములంతనశించెనంత ప్రహ్లాదుంజూచిగారడీవాడిట్లనియె॥గీ॥ పాములెల్లనశించెమాయేపాపనాన్న యివచ్చెదదయయుంచు పుణ్యచరిత॥

ప్రహ్లాదునివచనము-

పోకపనియేమి పాములుపోయినప్రుడె నీకు పనియేమయిచ్చట నీవు పోరా॥విన రావోరిగారడీ పాములుపోయిన వెనుక నికఁడకనియేమివున్నది పోయిరా రా గారడీ॥

అంతనా గారడివాఁడేగిన కట్టికవాడుదను జేంద్రుని సమీపంబున కేగియిట్లనియె

కట్టికవానివచనము॥క॥ గారడివాఁడేగెనయా । ధీరునిదండింపజాలుపృథబలుడీకకా । మీరెనరిమావల్లను దీరదు కరుణాపయోధినిజవిరోధీ।

వ॥ వినవయ్యా దానవేంద్రా గారడీవానిపని అంత గారడమైపోయె నింక నేమియాజ్ఞ చేయుదవలెనో ఆనతియ్యవయ్యా దానవేంద్రా॥

హిరణ్యకశిపునివచనము-ద్విపద-ఘంటా రాగము-

శివశివశంకర శ్రీసాంబమూర్తి। యవివేకుడయిన ప్రహ్లాదుడు నాకు। యేల గల్గెనో మృత్యువిధికులద్రోహి। గాలనాసుతుడని సంతోషమునను। యుంటినిన్నాళ్లుయుర్విలోనాడు । కంటకుండితడు గాకయింకెవరు। కనుగడలేదు యేకరణి సేయుదును । పనిబూనివానిపైపక్షంబుమాని। బాధబెట్టితిబహుభంగుల వానిమాధవునామంబుమరువకున్నాడు । నేజేయుబాధకునిల్గడుమహాప। దేజీవజీవుని తెలువతోనిప్రుడు। పిలుపించరయ్యాగంభీరంబుగాను। కులద్రోహిప్రహ్లాదుకొట్టిచంపగను.

వినరా వోరికట్టికవాడా మూఢుడయిన ప్రహ్లాదుడు నాయాజ్ఞమీరియున్నాడు వీనిహింసింపడమునకు యమధర్మరాజును పిలుచుక రారా వోరీ

యమధర్మరాజువచ్చుట.

దరువు-రూపకతాళము-

యమధర్మరాజువచ్చెను । హేమకశ్యపునిసముఖమునకు వేగవెజొచ్చెను। దండాయుధముచేతబట్టుకొని। సోకిసోలుచు బ్రంహాండమయినను హానమునెకి॥ యమ॥ గీరుగంధముక్షింతలుబెట్టి। నల్లనిపుట్టమూకాగముని౦డారగాగట్టి॥యమ॥ కేరికేరి నవ్వుకొంటును జీవులకుమృత్యువారమితము తెన్నుకొంటును ॥ యమ-కింకరులిరుగడలను గొల్వబలొప్పంకముగ నిశ్చంకుడయి ప్రహ్లాదునగేల్వ- యమ- గరుడగితిన్నసింహాభక్తునిబాధలుజేయ.ర మహావణమయినయుక్తిని-యమ॥

యమధర్మరాజువచనము-

క॥ దండమురచండపరాక్రమ। దండనాసురగర్వహరణదైత్యాభరణా దండములోకభయంకర దండమురణరంగభీమదండము రాజా॥

హిరణ్యకశ్యపునివచనము-ద్విపద-అసావేరి రాగము.

వినరో యమధర్మనిపదంబు గాను - తనయుప్రహ్లాదుని దండించుకో

ఉ॥ పిలువనంపితినిన్ను బ్రేమముతోనపుడు। వలనొప్పనాపేరువర్ణించిపలు
కే। మనివానితో బలుకనటుబలుకకున్న। ఘనమైననీపరాక్రమమునుజూపిన।నీ
బాహుబలిమియునీశౌర్యగరిమ। యీబాలుజూపిదుర్విధినైన। నాపేరు
పదివించుచునుటపడుచున్న। కోపించినురియునశుకలతజెంద।నివాశిక్షించి నా
వాడవైయుండు।పూనినిన్నెప్పుడుపోషింతునిజము-

వ॥ వినవోయీ యమధర్మరాజా నాకొమారుడైన ప్రహ్లాదుని
సన్నిధికిపోయి వోరన్నమో హిరణ్యకశ్యపాయసిద్ధమని పలుకుంచు పలుక
పోతెనీప్రభావమున్ను నీశౌర్యమున్ను నీపరాక్రమమున్ను నీబలమున్ను బా
లునిమీదచూపి నిదండము చెకొట్టి నీపాశము చేతవేసి శూలము చేతపొడిచి
చంపరావోరి యమధర్మరాజా-

అనిచెప్పినయమధర్మరాజు ప్రహ్లాదునిదగ్గరకుబోయియిట్లనియె॥

యమునివచనము॥ గీ॥ బాలప్రహ్లాదకిచిత్తుభయము లేక। కనకకశ్యపు
మాటలువినకనతని। కెదురుమాటాడవలరింక యెలమియిపుడు। యెదురు
లికతివేని నేనింకనోర్వ॥

వినరావోరిప్రహ్లాదా ఓన్నమోహిరణ్యకశ్యపాయ సిద్ధమని పలుక
తేనేసరి లేవట్టయితే నాపాశావకట్టిశూలాన పొడిచి బాధించెదను చూ
చిచదవరావోరిప్రహ్లాదా- ప్రహ్లాదునివచనము-

దరువు-ఆదితాళము-అసావేరి.

నారాయణానిన్నునంబితినిజముగ- నన్నుబ్రోవవయ్యా-నీరజలోచన
నిత్యనిరంజననీరధిగంభీరా నా॥

శ్రీదరాచ్యుతశ్రీనివాసా - హరేమాధవగోవిందాబొద్ధరూపగోధా
సురపాలనా-ఫణిరాజవరశయనా॥నా॥

యముడు క్రూరుడయి నెయ్యమువీగినన్ను - గమపింపుచువచ్చెకమ
లోదరానంకపోషణాశుభకరగరుడాద్రివాసా॥నా॥

ఓన్నమోనారాయణాదీనదయాళో॥

యమధర్మరాజుప్రహ్లాదులసంవాదము-

యమ॥ వోరిప్రహ్లాదవినర నొయ్యారముననీవుసారెకుబలేకవు యింత
జంభమేమిరా- ప్ర॥ జంభము సాగదిచ్చట యాలవస్తివి నేను డింబకుడని
యెంతోధీరుడవై॥యమధీరుడయిన దనుజేశుని దేవుడనికొలుపుయాజ్ఞ మీరవల
దుమీర లేను మేలులేదె-ప్ర॥ మేలేమినీవిందె వచ్చిచాలదైత్యుని పేరువాలాయ
మునచదువమనినవానిదలచరా-యమ॥ వానిదలచ నన్నునిన్ను వరశక్తిపాశాన
గట్టిపూనిబాధించెను మంచిబుద్ధినేర్చుకోరా-ప్ర॥ బుద్ధిగల్గిమాటలాడుపోకి

ళ్లిపోవద్దు నిన్ను సిద్ధముగా గర్వమణతు చీపో రాహోరి- య॥ ఛీయనినను బలేకా వృ
శీఘ్రి చేవాదండమున వేయగ నీగర్వ మెల్లనణతు నేచూడు- ప్ర॥ చూచేదియేమి
రాహోరి దుష్ట నామాటలాడెదవు పరియాచకమా హరిభక్తులపట్ల నీకు- య॥
హరిభక్తజనులు మహాఘోరయక్షమిరే దేమి శ్రీగరుడాద్రివాసుడయిన నేవెర
తునేమిరా॥

ప్రహ్లాదునివచనము॥

క॥ వినరోరి యమధమ౯ । ఘనుడగు శ్రీహరి యుదకట ఘనుడౌ వేల్పు౯
దను జేశ గొల్వమనిపం । నిను మెచ్చడు శౌరి హానినీకు౯ గలుగు౯॥

వినరాహోరి యమధమరాజా పావనమైనటువంటి శ్రీమన్నారాయణ మూర్తిని విడిచి రక్కసుని గొల్వమంటివి యిందువల్లనీకు హానిసిద్ధించునురా యమధమరాజా॥

యమధమరాజువచనము- ద్విపద-

హానిగల్గునుయని నీవు నాతోను ॥ పూని బలికితివి నీ౯ బోనీక యికను । ఘనపాశములబట్టికడువడిగదల । వేసిశూలంబుల వెసగుచ్చి నిన్ను । బాధింతు చూడరా పరమహర్షమున । మేధావిహీనుడా మెవ్వరనుచు । యెరుగయా జగతిలో యమధము౯ డనుచు గురుతుగా నినుబట్టి కొట్టెదము చూడు॥

వినరాహోరి ప్రహ్లాదనాకు హాని గల్గునని చెప్పితివి అయినా చింతలేదు ఇప్పుడు నా పాశానగట్టి శూలాల వేసి బాధించెను- నిన్ను రక్షించేరతుకు డెవ్వడో జూపరా ప్రహ్లాదా॥

ప్రహ్లాదునివచనము-

దరువు- అటతాళము-

హరిహరి శ్రీమన్నారాయణ మురహర భవహర ముకుంద వరదా- హ॥
మాధవా శ్రీమన్నారాయణా- బాధరూపాచ్యుత భువన సంమోహనా- హ॥
యెరుగని బాలుని హింసలు జేసేరు - యురగశయనదయయుంచివను బ్రోవు- హ॥ యెంతో వేడుక నీయమధముండు వచ్చె - పంతము చే కాలపాశాన వేశెను- హ॥ నేను శ్రీహరి పాదములంటమితి - హీనుని చేత నే హింసలుబడలేను- హ- పక్షివాహన భక్తసంరక్షణ అక్షయఫలదవిదళ్ళకుంజాత- హ॥ హీనుడయినకట్టియముడు నెను బోతుపైవచ్చె- తానుకరుణవిడిచిరగ్గిరనిలిచెను- హ॥ నిన్నే నమ్మియున్నాడన చ్యాయోపన్నగశయన ఆపన్నశరణ్యా - హరుంద్రవందితారుణ నళిలోచనా- తుంద్రసంహార గరుడాద్రినివాసా॥

యమధమరాజువచనము॥

గీ॥ ——వైరాగ్యమేటను యిబ్బుడు నీవు । మదముతో దనుజ బాధ

నిపడవరాద । పాశములవేయు నీమీద పారలేదు । నిన్నుగెల్వనసాధ్యంబుని శ్చలాత్మ॥

వినరావోరిప్రహ్లాదా నాపాశాబులు నీమీద పారలేదు నేనుపోయిన ట్లైను చాలాదయవుంచవయ్యా ప్రహ్లాదా॥

ప్రహ్లాదునివచనము.

క॥ యమధర్మరాజుఁగవని । భ్రమహరింపఁడేయమాని రాయని కొరకై । క్రమఘేశుడునీగర్వము । సమయించినతెరగుయింత శహాసమేని

వ ॥ అనిపల్కిన భీతిల్లియమధర్మరాజు యంతర్ధానంబుజేసినకట్టిక వాడు దానవేంద్రుని సన్నిధానమునకుంబోయియిట్లనియె॥

గీ॥ రాక్షసేశ్వరయమధర్మరాజునేను । ధీయుడైవచ్చిప్రహ్లాదుతెరవు బోవ । జాలకనువేగతనత్రురికరిగనింక । నేమిసేయగవలయునోనిశ్చయింపు॥

అనిన దానవేంద్రుండుసింహాసనంబుడిగ్గిప్రహ్లాదునిగాంచియిట్లనియె॥

హిరణ్యకశిపునివచనము,

ద్విపద-శేగు ష్టిరాగము.

బాలుడప్రహ్లాద భయభక్తిగలిగి । మేలైననాపేరు మెచ్చినివ్రాసి । చదవ రానిన్నింకజంపుటమాని । ముదమునరక్షింతుమురవైరిపేరు । వ్రాసిచదువుట వీడుప్రాసీననిన్ను । గాసిగావించెదకరుణబోనాడి । నోలయింతహటంబు నో లవితోదనుజ । శీలమువిడిచినశిక్షింపు మేలు॥

వినరవోరి కుమారా పెద్దతాపంబు వ్రాసిచదివితే హింసచేయక సంరక్షణ జేసెను చూచిచదవరా కుమారా॥

ప్రహ్లాదునివచనము.

గీ ॥ దానవాగ్రణివినవయ్యధాత్రినేను । నశరవోన్నమోనారాయ [redacted]నుచు । సిద్ధముగవ్రాసిపలేకాది బద్ధముగను । యితరనామంబుబ లికనుయిదినిజంబు॥

వ ॥ వినవయ్యా దానవేంద్రా నాకేవొన్నమో నారాయణా య సిద్ధంనిపలేకాను యితరనామంబులు పల్కనయ్యా నాకేమి భయమయ్యా స్వామీదానవేంద్రా॥

దర్వు-బేగడ-అటతాళము.

భయముగల్గునే హరిభక్తుడయిననాకు । దయలేకనీవెంతొదండన జేసిన ॥ భ ॥ పోడిమిరక దయజూడక యిలనాడు మేడమీదనెక్కించి మేది పైద్రొబ్బ ॥ భ ॥ సంభసమునవరసభలనుతించి కరు... మదకరిని దో

కీర్తించిన॥ భ॥ నందనుండని వాంఛఁబొందుగఁజూడిక మందరగిరినంటి మహిని
ద్రోబ్బించిన॥ భ॥ ప్రేమజూడదగిన నేమిమింతయులేక వేమారు కడుదుష్ట
పాముల గఱపించిన॥ భ॥ నిరతము భక్తుల గరిమతో రక్షించు గరుడాచలేశుని
కరుణ గలిగిన నాకు॥ భ॥

వినవయ్యా దానవేంద్ర నీవు నాకనేక శ్రమలు జేయించితివి ఐనా చింత లేదు శ్రీమన్నారాయణమూర్తిని పొగడుదునేగాని యితర నామంబు పలుకదీ లేదయ్యా స్వామీ దానవేంద్రా॥

హిరణ్యకశిపునివచనము॥

కందార్థం- మధ్యావతి రాగము.

సురలు దిక్పాలి వరులు। సురలును గంధర్వపరులు సుందరులగు యీశ్వరులును సిద్ధులు సాధ్యుల। మరులును ఖేచరులు కిన్నరులు మొదలుగను। నా పేరంటే వెరతురు యిలనువురగయక్ష కింపురుష విద్యాధర గరుడనవగ్రహగణములాదిగ కిన్నరులు మొదలుగను॥

ప్రహ్లాదునివచనము ద్విపద-దరువు.

వినవయ్యా యిందరి వెరపించినట్టి। సరిగాని గుణమెన్న జగతిని ఘనమౌ- పరమపదవిమార్గ శ్రద్ధతో కొంత మీరిగితే మేలు గలుగును పావన సద్గురుని సత్కృపవల్లను సురలు కిన్నరులు ఖేచరులు విద్యాధరాసురులనొందుట - యెఱుకనాదంము ముక్తిమార్గము నెరిగితే- మేలు గలుగును పావనసద్గురుని కృపవల్లను॥

వ॥ వినవయ్యా దానవేంద్రా ముక్తిమార్గము విడిచి దుష్టమార్గము పట్టిన ఫలమేమయ్యా॥

హిరణ్యకశిపునివచనము- కందార్థము- దరువు.

మెరుగుదు బ్రహ్మరుద్రుని మెరుగుదు కులశైలములను మెరుగుదు శరధుల్। మెరుగుదు ధనదీశానుల। మెరుగనిదిక లేదు యేమి మెరుదు చెప్పరనీ వెరిగినదికను। పురుహూతామరులచె పూజలు గైకొని వరశక్తిమించినవాడ నేనింకేమి మెరుగవలెన॥

వినరా ప్రహ్లాదు మతిహీనా దేవేంద్రాదులైన దేవతల జేత పూజలు గైకొన్నానని కనెరిగినదేమో చెప్ప రాదెంచరా॥

ప్రహ్లాదునివచనము- ద్విపదార్థం.

కులశైలములు సప్తకోటభూస్థలిని। సోయగము జూచిన చోద్యంబులన్ని తెలుసుని తెలియని దివ్యమార్గంబు। తెలియగా లెవ్వై తెలిసిన దుష్టమార్గమున। గాలుపగా లెవ్వ తివి ప్రమమిని నీవు జేసిన ననుతెల్లజూడ। నిప్పులమూలే గాని సప

మగుకార్యములునీవు తెలియగాలెమైతివి॥

వినవయ్యా దానవేంద్రా అప్పటప్పట జూచితేనందు వుండేటటువం టివినోదంబులు తెలుసునుగాని ముందుదుష్టకార్యంబులు గెల్వలేకపోతివి యిం దునఫలమేమయ్యా దానవేంద్రా॥

హిరణ్యకశ్యపు వచనము- కందార్థము- దరువు.

గెలిచితినింద్రునిశాఖుల | గెలిచితియమునివరుణులుగెలిచితివాయువు లగెలిచితిధనధీశానుల| గెలిచితిమొరి చిన్నగెలచేటవాడు| చూడగధాత మునలేవ | బలశౌర్యముబ్యదుర్బలులగర్వమణచి | బలవంతుడనుఖ్యాతిబొగిత ములోన గెలిచేటలవాడు

క॥ బలవంతుడ నేజగముల| బలవులతో జనకవీరభావమునమహా|బలు లజయించితినెవ్వని|బలమున నాడెనవునాకుప్రతివీరుడవై॥

ఏవరా హరిమతాతి అష్టదిక్పాలగెల్చి వారలచేత పూజలుగైకొ న్నాను నీవు యెవ్వనిబలముచేత పోలుచున్నావుచెప్పరా హరిమతాతి॥

ప్రహ్లాదునివచనము-కందార్థము-దరువు-

కులశైలములకుసాగర| ములకున్ సప్తతాదిలోకములకున్ బలవం|తు లకున్ ధాత్రినిజూడగ| బలహీనులకెల్ల దెలియబలమెవ్వడు| నాకునీకు బలమె నీతోడు| యిలకునన్నికాలములకు| నైదభూతములకుసర్వ| ప్రాణులకునం తటకెల్లబలమెవ్వాడు॥

క ॥ బలయుతులకుదుర్బలులకు | బలమెవ్వడునీకునాకు బ్రహ్మాదుల కున్| బలమెవ్వడుప్రాణులకున్| బలమెవ్వండట్టివిభుడుబలమనురేంద్రా॥

వినవయ్యా దానవేంద్రా నీకున్ను నాకున్నుసకల చరాచరంబులకు న్నుశ్రీమన్నారాయణమూర్తే బలమయ్యా దానవేంద్రా॥

దరువు-రూపకతాళము-

హి॥చాలబలవంతుడంటివి| వోరిప్రహ్లాదా| నేమువాని నేమనంటివి పదునాల్గులోకములను | వోరి యెదురెవ్వరున్నారునాకు | అష్టదిక్పతు లనుగొట్టితి| వోరి| నిష్టవరులచెయ్యిపట్టితి ॥ చాలబలవంతుడంటివి వోరి| ప్ర॥యేలనిట్టిమాటలాడేవు|పాలవాధిశాయిశ్రీహరివోయిదానవేంద్రాపా లించిబ్రోచునెపుడు॥

హి॥బ్రోచునంటివివాడుముందుగా| వోరి| ప్రహ్లాదానిలచినన్నుటకోపచూచు గా ॥ ప్ర॥చూచినిన్నుయేమిజేసునో | దానవేంద్రా| రాదకార్యమేలజేసేవు॥

హి॥ రాదకార్యములనున్న| ఓరిప్రహ్లాదా|రయముగౌజాన్నదాదేవా॥ ప్ర॥

శాంబవేళభక్తవరదుడు। ఓదానవేంద్రా। కరుణమీరవచ్చుచూడు॥ హి॥ జూడు మనినాతోడబలేరా వు। ఓరి ప్రహ్లాదా। వేడుకలర నెచటనుందురా॥ ప్ర॥ వేడుకలర చరాచరముల ఓదానవేంద్రా। వెలసినట్టి విష్ణుదేవుడు॥ హి॥ దేవుడనేవాడు యెవడు। వోరిప్రహ్లాదా। నేడువానిసంహరింతు॥ ప్ర॥ సంహరించెదనిబలేరా వు। వోదానవేంద్రా। వెలసినట్టివిష్ణుదేవుడు॥ హి॥ ఖగగిరీశు డెక్కడంటివి వోరిప్రహ్లాదా గెలిచిపించుగోరుకొంటివి॥ ౧౩।

క॥ యెక్కడగలడే కీచానె చక్రాటివసించునెట్టిజాడలనచ్చున్। జక్కడతనినన్నవిష్ణుని। పెక్కులుశోధింపవాసిభృత్యునిపగిదిన్॥

వినరా ఓరీ మూఢుడయిన కుమారా విష్ణువనేవాణ్ణి పెంచ్చుంటివి వాడు యెందు వున్నాడో చూపరా చూపలేకపోయితె వాణ్ణినిన్ను నిజంగా కొదవ చెప్పవోరికుమారా॥

ప్రహ్లాదునివచనము-కందార్థదర్వు-

క॥ యెందుకవూరకయలకట। యెందుటకునంకారణంబుజే సేలనుశక్ష దీపరదళనణానంగ। యెందునువెదక గోలయుందేకలడు। యందునుజూడఅంజేయున్నాడు॥ యెందుంగజగముబబాజ్జలోనిడుకొని సాంభారితుడయిసంచేహామేలనేడిం దేకలడు॥

వినవయ్యా దానవేంద్రా శ్రీస్వామిరా గుణమూర్తి వాక్కప్రదేశంబునగలిగియొక్క ప్రదేశంబునలేకవున్నాడే సయ్యా దానవేంద్రా॥

హిరణ్యకశిపునివచనము - కందార్థదర్వు-

క॥ కలడంటివికశరనిధులన్। కలడంటివి గాలిశిఖినిఘనగిరులందున్। కలడంటివివ్రణవంబున। కలడంటినియెందువాడు కలడో చెప్పరా। సల్లయితేనీకలుకవాప్పరాచలమున నాశ్శైలబిలముల వెదకి అలసటచెందితి యభ్భకాహా॥ యెందుకలడో చెప్పరా॥

వినరావోరికుమారా ఈ విష్ణువుకొరకు శైలబిలములు [illegible] కొయులసటచెందినాను [illegible] వాడెక్కడో చెప్పుమీద రా॥

ప్రహ్లాదునివచనము - సీసపద్యం-

సీ॥ [illegible] అంబుధి [illegible] ప్రహ్లాద [illegible] పశ్చాత్తుండునై [illegible] ప్రల్లు [illegible] ప్రహ్లాద [illegible] కలడు [illegible] గిగణముల [illegible] కలడు [illegible] యులనై [illegible] శుభమరు [illegible] ॥

మ॥ కలడంభోదకలంబులం గాఁ గలడాకాశంబునం గుంభినిన్। కలడగ్నిం దిశలం బగళ్ళ నిశలన్ ఖద్యోత చంద్రాత్ములన్ । గలడోంకారమునం ద్రిమూర్తుల ద్రిలింగవ్యక్తులందంతటన్ గలడీశుండు గలండు తండ్రి వెదకంగా నేల నీ వావెడన్॥

వినవయ్యా దానవేంద్రా శ్రీమన్నారాయణమూర్తి అణురేణుతృణ కాష్ఠాదులయందున్నవాఁడు నాకీ ప్రదేశంబుననుండి నాకీ ప్రదేశం బున లేకవున్నాఁడా యుందంచేటలం జేయున్నాఁడయ్యా దానవేంద్రా॥

హిరణ్యకశిపుని వచనము- ద్విపద-

వినరోరిడింభక వినరోరిముగ్ధ వినర కులద్రోహి వినరనీ గాత్ర - వినరోరి దుర్మతి వినరోరి చపల వినరోరి పాపాత్ముఁడా వినరోరి అబల- నవీరయీ స్తంభ మున నున్నాఁడో లేడో ఘనముగ బల్కుమినాతో నూగోనకోని యిందు చూపకున్నా నీశిగముగ్రుంతును పనిబూనిదెల్పక భయముగలిగినతోను వినరా యీ స్తంభమున నున్నాఁడో లేడో ఘనముగ బల్కరా నాతోను-

క॥ డింభక సర్వస్థలములనాంభోరుహనేత్రుఁడుండుననుచు మిగుల సంరం భంబున పల్కితివి। స్తంభంబున చూపగల వెరక్రింగ క్రిక్॥

వినరా వోరి ముష్కరాశి విష్ణువనుస్తవ రావరంబులవున్నాడని చెప్పితివి యీ స్తంభంబున నున్నాడేమిరా డింభకా లేనట్లయితే వాణ్ణినిన్నుని జిరం చేసుచూడరా గాదా॥ ప్రహ్లాదుని వచనము-

క॥ లుబిడలేడందు లేడని । సందేహముపలదు చక్రిసర్వోపగతుం। డెం దెందు వెదకిచూచినవందం దేకలడు దానవాగ్రణివింటే॥

వినవయ్యా దానవేంద్రా శ్రీమన్నారాయణమూర్తిని సమస్తపిపీలికాది బ్రహ్మపర్యంతము నిండినిక్కంబుగా యుండెనటనుబావుడు యీ స్తంభంబునయుండేది నిశ్చయముగా యున్నాఁడు చూడవయ్యా దానవేంద్రా॥

హిరణ్యకశిపుని వచనము-

నిజంగా యున్నాడేంరా జిటిలీ॥ ప్రహ్లాదుని వచనము-

నిజంగాయున్నాఁడయ్యా దానవేంద్రా దర్వు-ఆదితాళము-

చిన్నవాడను నేను శ్రీనివాసా - నన్ను రక్షించి మొక్కితిని శ్రీనివాసా॥ చిన్న వాడను నేను శ్రీనివాసా- నన్ను గ్రక్కున గావుము శ్రీనివాసా॥ చి॥ నిన్నె నే నమ్మితి నాముత్సువ నా- నెనన్ను లన్నె నగనదయ శ్రీ॥ చి॥ నన్ను రక్షించి మొక్కితి నస్త్రీని నామ్రక్కన్నము గలవతియ్య॥ శ్రీ। చి॥ శేషాద్రిగిరీశ వాసాయన్న రక్షక శ్రీనివాసా॥ చి॥

శా ॥ అంభోజాసనుఁడాదిగాఁగ తృణపర్యంతంబు విశ్వాత్ముఁడై । సంభావం
బుననుండు పోఁప్రవిపుల స్తంభంబునం దుండఁడే । స్తంభాంతర్గతుఁ డయ్యెనాం
టుక నేసం దేహము లేదని । దంభత్వంబున నేను గానఁబడు ప్రత్యక్షస్వ
రూపంబునన్ ॥

హిరణ్యకశిపుని వచనము.

మ॥ వినరాడింభక మూఢచిత్త గరిమన్ విష్ణుండు విశ్వాత్మకుం । డని భా
షించెద వైన నిందు గలఁడే యంచుస్మదోద్రేకియై । దనుజేంద్రుండరచేత వ్రేసె
నుమహాదగ్రప్రభాసంభమున్ । జనదృగ్భీషణదంభమున్ రిపుజనస్సంరం
భమున్ స్తంభమున్ ॥

వినరా ఓరిడింభకా - యీసమయంబుననీ స్తంభంబునచూపరా హరి

ప్రహ్లాదుని వచనము.

యీ స్తంభమందె యున్నాఁడయ్యా దానవేంద్రా.

అని హిరణ్యకశిపుండు దనగదచేత నా స్తంభంబు ఖండించిన యాస
మయంబున శ్రీనృసింహదేవుం డుద్భవించె నెట్టులనిన-

స్తంభంబుననుండి నృసింహదేవు డుద్భవించుట.

ఇట్లు దానవేంద్రుండు పరిగృహ్యమాన వైరుండును వైరానుబంధజా
జ్వల్యమాన రోషానలుండును రోషానలజంఘన్యమాన విజ్ఞానవినయుండును
వినయగాంభీర్యధైర్య జేగీయమానహృదయుండును హృదయచాంచల్యమా
నతామసుండును తామసగుణచంక్రమ్యమాణ స్థయిర్యుండునునై విస్రంభం
బున హుంకరించి బాలునధిక్షరించి హరినిందు జూపుమనికనకనకమణిమయ
శ్రీంకారశబ్దపూర్వకంబుగా గిరితటదంత భేదన పాటన ప్రశస్తంబగుహస్తం
బున సభామంటప స్తంభంబు వ్రేసి వ్రేటుతోడ నదశదిశలు మిణుగురులు చెదర
జటిలపటిభంబ జ్వలమానం బగునమ్మహాస్తంభంబువలన ప్రళయవేళాసంభూ
తన పవనరంధబంధురసమీర సంఘటిత ఘోషమ్యమాణ మహాబలాహకవర్గ
నిర్గత నిబిడస్ఫురదుస్సహనిర్ఘాత సంఘఘోషనిర్ఘోషంబులయిన ఛటఛట
స్ఫుటస్ఫుటధ్వని ప్రముఖభయంకరారావపుంజంబులు జాజ్వల్యమానంబులై
మొగసి యాకాశకుహరాంతరాళంబు నిరవకాశంబు జేసిన దిక్కట్టుజాలక
దోధూయమానహృదయంబులయి తరవశంబులయిన పితామహమహేంద్ర
వరుణవాయుశిఖిప్రముఖ చరాచరజంతుజాలంబులతోడ బ్రహ్మాండకటాహం
బు పగిలి పరిస్ఫోటితంబుగా ప్రఫుల్లపద్మయుగళ సంకాశభాసురచక్రచాప॥

హాలకులిశజలచరరేఖాంకిత చారుచరణతలుండును. చరణచక్రమణఘనవిన
మితవిశ్వ విశ్వంభరాభారధౌరేయదిక్కుంభికుంభిన సకుంభిస్ఫురకమానక్షకు
లశేఖరుండును దుగ్ధజలజాతశుండాలశుండాదండమండిత ప్రకాండప్రచండ
భుజోరుస్తంభయుగళుండును - ఘణఘణాయమానకింకిణీగణముఖరితమేఖ
లావలయావలయిత పీతాంబరశోభిత కటిప్రదేశుండును నిజోదరనిమ్నగావ
ర్తావర్తజాల కమలాకరగంభీర నాభీవివరుండును ముష్టిపరిమేయవినుతతను
తరస్నిగ్ధమధ్యుండును కులాచలసానుభాగసదృశ కర్కశవిశాలవక్షుండును
దానవదనుజభటధైర్యలతికాల విత్రాయమాన రత్నోరాజనక్షోభాగవిశంక
టమ్మైత విలేఖవదుంచులాంగలాయమాన ప్రజ్వలనజ్వాలాయమాన శర
ద్భాగతనయనచకోర చంద్రరేఖాయమాన వజ్రాయుధప్రతిమాభాసమాన
నిశాతఖరతరనఖరుండును శంఖచక్రగదాకుంతతోమరప్రముఖనానాయుధ
మహితమహోత్తుంగ మహాధంశృంగసన్నిభవీరసాగరవేలాయమానమా
నవిరాజమాననిరర్గళానేకశతభుజాగళుండును. మంజుమంజీరమణిద్యుతి
విరంజిత మంజుహార కేయూరకంకణ కిరీటమకర కుండలాదిభూషణభూ
షితుండును త్రివళియుత శిఖరిశిఖరాభ పరిణద్ధబంధుర కంధరుండును ప్ర
కంపనకంపిత పారిజాత పాదపపల్లవ ప్రతీకాశకోపావేశ సంచలితాధ
రుండును శరత్కాల మేఘజాల మధ్యమ ధగద్ధగాయమానతటిల్లతాయ
మాన దేదీప్యమాన దంష్ట్రాంకురుండును కల్పాంతకాలసకల భువనగ్రసన
విలసన విజృంభమాన సప్తజిహ్వజిహ్వాతులిత తరళితరాయమాన విభ్రా
జమానజిహ్వుండును. మేరుమందర మహాగుహాంతరాళ విస్తారవిపుల వక్త్ర
నాసికావివరుండును నాసికావివర నిస్సరనిబిడ నిశ్వాసనికరసంఘట్టనస
[illegible]త సంతప్యమానసప్తసాగరుండును పూర్వపర్వత విద్యోతమానసూ
[illegible]మండల సదృక్షసముంచిత లోచనుండును లోచనాంచల సముత్క్షిప్య
మాణ విలోలకీలాభీల స్ఫులింగవితాన రోరుధ్యమాన తారకాగ్రహమం
డలుండును శక్రచాప సమానరోచగ్ర మహాభ్రూలతాబంధ బంధురభయంక
రవదనుండును ఘనతరగండశైల తుల్యకమనీయ గండభాగుండును - సం
ధ్యారాగ రక్తధారాధర మాలికాప్రతిమ మహోభ్రంకషతంతన్యమానగా
పటుతర సటాచ్ఛటుండును సటాజాల సంచలనసంజాత వాతడోలాయ
మాన వైమానిక విమానుండును నిష్కంపిత శంఖవర్ణ మహాధ్వనిక
ర్ణుండును మంథదండాయమాన- మందరసుంధరాధర పరిభ్రమణ వేగ
సముత్పద్యమానఫేనపుంజమండల మండితసుధారాశికల్లోల [illegible]రాకారభాసుర

కేసరుండును పర్వఖర్వ శిశిరకిరణమయూఖ గౌరతనూరుహుండును నిజగర్జన నిదానిగళితకుముదసుప్రతీక వామన సైరావణ సార్వభౌమప్రముఖాదిగ్గజకర్ణకోటరుండును ధవళిత రోదసీ దీర్ఘాధరవలోకన భీకరదర్శనుండును. సేనా పతి పటల సమీరాద్యమాన పరిపంథియాతుధాననికరుండును అబగర్వాంధకారుండును - ప్రహ్లాదహిరణ్యకశ్యప రంజన భంజనసమిత్తాంతరంగ బహిరంగ జాగరూకుండును వీరరసమయుండును - మహోగ్రభావుండును నయిన శ్రీనృసింహదేవుండావిర్భవించినంగనుంగొని॥

క॥ నరమూర్తిగాదు కేవల। హరిమూర్తియుగాదు మానవాకారము
కే। సరియాకారమునున్నది। హరిమాయారచితమగుట ధాత్రిజూడన్

వ॥ అనిపలుకుచు హిరణ్యకశిపుండపుడిట్లనియె॥

హిరణ్యకశిపునివచనము-దరువు-ఆటతాళము-

ఎంతో కారణ్యమాయె- యేమి తెలియదాయె॥ వింతవింతలాయె యిదియేమోమాయ॥ ఎం ॥ ౧॥ బాలునిపలుకులబద్ధములాయెనటే-వాలాయముగవచ్చెదిన్నాళ్లు హెచ్చి॥ ఎం॥ ౨॥ మనుజునరహరిచేతచచ్చిపోదురనుచు-పండనైవరముగనేబడయకపోతి॥ ఎం ॥ ౩॥ సురలునాకులఖేచరులునాగడగ-గరుడాదిపక్షులకెల్ల క్రమముదొంటులనో॥ ఎం॥ ౪॥

వ॥ అనిపలుకునవసరంబున॥

దరువు జంపె-నాటకము-

వెడలెనృసింహుడు వేటకు మీరి - కడమత్తమై హిమికశిపుని జంప-గ్రమున శంఖచక్రాదిదివ్యాయుధము - లిరుగడబధరియించి యింపుమీరగను॥ వెడ॥ ౧॥ పరిమళోదరుగంధభరితపక్షమున మణి - సరములుశోభిలసాహసంబులం॥ వెడ ॥ ౨॥ చండాంశుకాంతిమించిన నేత్రములకును-మండితంబుగ ప్రకాశంబుమీరయ॥ వెడ ॥ ౩॥ గండశైలములందుగలబిలంబులకరణి-దమ్ము క్రోధతతితోడనవ్వుచు॥ వెడ॥ ౪॥ జంభారిచేతఘనదంభోళికరణి-నిజ్యంభణంబులెసఖల్యయుశోభిల్ల॥ వెడ॥ ౫॥ కుంభినిస్థలినిఖిలకులపర్వతముమీద- డంభకునిరక్షించ స్తంభంబునందు॥ వెడలె॥౬॥

వ ॥ అట్టియెడ శ్రీనృసింహులిరుగనుంగొని హిరణ్యకశిపుండిట్లనియె

ద్విపద-నాట రాగము-

ఏమిరామాధవా నన్నాశ్లేషించెపు - భూమిలోనెవరికిపోడచూపరాకయుందుదాగుంటివియిపొద్దువచ్చు - పొంచుగాకపలకింపుగనూడగలిగెనీశౌహుబలిమియుసింహరూపంబు - నీబలపుష్టియునిశౌర్యపటిమ - దీవింపరణ

మందు దెలియగావలయు - చాపవై జలధిలోజరియించియవల - కమఠమై గిరి
మోచికడపటనీవు - యమరారియగుహిరణ్యాక్షునితోడ - జగడంబుసేయఁగ
నెవ్వరులేక - ముగ్ధవై పాతాళమునపందివగుచు - నాముద్ధతంమునినణచితివి
వు - వేమరునినుజంపవెదకితిసకల - భూములగిరులనుపురవరంబులను - సోమ
సూర్యులకాంతిసోకునందాక - కనుపడకుంటివిఘనముగానిపుడు - కనుపించి
నందునకడువేడుకమ్యో - రణముసేయఁగవేగరంమురాకున్న - కరిగినీవునుబావ
గదతోనువైతు॥ ❊

ప్రహ్లాదునివచనము.

వ॥ అసిననృసింహుం డాగ్రహంబున హిరణ్యకశిపునిపైఁగవిసిన ప్ర
హ్లాదుండిట్లనియె॥

దరువు - ఆదితాళము - కాపిరాగము.

నరహరిసేవించరయ్యా ఓజనులారా - కలుషాంధకారార్కమూర్తి
యన శ్రీమన్నరహరినిసేవించరయ్యా ॥ ౧ ॥ ఇందిరాదేవిమనోహరుఁడువాశా
యణుఁడు - యిందీవరదళనీయనుఁడు - సుందరభరితానందమైన నవమందహాస
పూర్ణేందునననుఁడగు ॥ న ॥ ౨ ॥ వారిజాసనునిగన్నతండ్రి - మధుసూద
నునివారి జాంఘ్రిబుజూడ - వారిజోదయుఁడువరగుణశీలుఁడు - కోరినవర
ములు కోరమనియిచ్చె ॥ నర ॥ ౩ ॥ గరుడసరీశుఁడైనవాఁడు - శ్రీనివాసుఁడు
పరమభక్తాళిపోషణుఁడు - కరుణాంబుధి శ్రీకరచరితుఁడు - సంకటముఁడుశుభ
కరములనిచ్చె॥నర॥౪॥ ❊

వ॥ అయ్యవసరంబున నృసింహదేవుండు॥ ❊

శా॥ చించున్ హృత్కమలంబుశోణితము వర్షించున్ ధరామండలిన్।
డ్రెంచున్ గర్కశనాళికావళులఁజేధించున్ మహావక్షమున్ । దుంచున్మాంసము
సూత్మఖండములుగా దుష్టాసురున్ వ్రచ్చి। దర్పించున్ బ్రేవ్రులుకంఠమాలికలు
గల్పించున్ నఖోద్భాసిరై॥ ❊

సీ॥ వక్షఃకవాటంబు వ్రక్కలుసేయుచో ఘనకుదారంబుల కరణినొ
ప్పు । గంభీరహృదయపంకజముభేదించు చోకుద్దాలముల భంగికొమరుమిగు
లు । దనుజవితానంబుదగిలిఖండించుచో పటువిత్రంబులపగిదిమెరయు। జఠర
పిశాలాంత్రజాలంబుద్రెంచుచో క్రకచసంఘంబులకరణిజూపు । నంకగతుడై
నదైత్యునిచాగ్రహమున। శస్త్రశయములనొంపకి సంహరించి। యమరెనరసిం
హానఖరంబులతిపిచిత్రి । నవఖరంబులైయుండె [illegible]గాణ్న॥ ❊

సీ॥ పంచాననోద్ధూతపావకజ్వాలలుఘనానభోంతరమెల్లఁబూరితముగ । దంష్ట్రాంకురాభీల ధగధగాయితదీప్తినసురేంద్రునేత్రములంధములుగ । గంటకసన్నిభోత్కరకేసరాహతి నభ్రసంఘముభిన్నమైచలింప । ప్రళయార్భజంబాల ప్రతిమభాస్వరములై ఖరనఖరోచులుగ్రముదేర । సడలుఝళిపించిగర్జించిసంభ్రమించి। దృష్టిసారించిబాహులుబంధించికెరలి। జిహ్వయాడించిలంఘించిచేతనొడిసి। పట్టెనరసింహుడాదితిపట్టెనధిప॥ ❋

వ॥ ఇవ్విధంబున నృసింహదేవుండు హిరణ్యకశ్యపుని సంహరించిరక్తంబుగ్రోలి ప్రళయకాలభానుండునుంబోలె దేదీప్యమానుండై సింహాసనాసీనుండయ్యె నప్పుడు బ్రహ్మేంద్రాదియమరులెల్ల నచ్చటికివచ్చి యీమహాదేవునిశిక్షింపనుడాయను వెరచి భయంబునొందుచుండిరంత శ్రీరమాదేవి యేతెంచె నేటువలెను॥ ❋

త్రిపుట - తాళము.

కడముదంబున హేమసరములుమెడను తడబడకటినిజడబల్ కడగినాట్యములాడవచ్చెను కమలాయంతట॥ ❋

వ॥ ఇట్లు యిందిరాదేవి యేతెంచినంగాంచి యమరులెల్ల నామహాదేవితోనిట్లనిరి॥ దేవతావచనము.

క॥ హరికింబట్టపుదేవి। హరిసేవానిపుణమతివిహరిసతివిసదా। హరిరతివినీవుసనినర। హరిరోషముడింపవంమహరివరమధ్యా॥ ❋

వ॥ అనిన నారమాదేవియిట్లనియె॥ ❋

శ్రీమహాలక్ష్మీదేవివచనము.

సీ॥ ప్రళయార్కబింబంబుపగిదినున్నదిగాని నెంమోముపూర్ణేందునిభముగాదు । శిఖిశిఖాసంఘంబుచెలువుజూపెడుగాని చూడ్కిప్రసాదభాసురముగాదు । వీరరౌద్రాద్భుతవేషమొప్పెడుగాని భూరికృపారసస్ఫూర్తిగాదు । భయదదంష్ట్రాంకురప్రభలుగప్పెడుగాని దరహాసితాంబుజాతంబుగాదు । కఠినతరనరసింహాగ్రహముగాని। గామినీజనసుఖాగ్రహముగాదు। చిన్నదియుగాదుతొల్లినేవిన్నవాని। కన్నదియుగాదుభీషణాకారమనుచు॥

వ॥ అనిన హిరణ్యగర్భుండు ప్రహ్లాదునకిట్లనియె॥ ❋

బ్రహ్మదేవునివచనము.

క॥ తీండ్రమగురోషమునమీ। తండ్రినిమిత్తంబుచక్రిదారుణమూర్తిం జెంద్రమునమనమున మెల్లన తండ్రీకీర్తలునిజేసివయనేయుగదె॥ ❋

వ॥ అనిన ప్రహ్లాదుండు ముకుళితకరకమలుండయి నృసింహదేవు నినిట్లనిస్తుతియించె॥

చూర్ణిక॥ శ్రీరుక్మలజాతకైలాసవాస పురుహూతాదిసుపర్వమణిగణగరుడగంధర్వసిద్ధసాధ్యసందోహపరివారం - ఝణఝణాత్కారం మంజుమంజీర ముఖరితమృదులపాదారవిందయుగళం - ఝణఝణాయమానమణిమేఖలావలయుతగాంగేయరుచిరచేల విభ్రాజమానకటిప్రదేశం - క కణకరారవింద కేంకారశబ్దపూరితదశదిశాభ్యంతరం- నానావిధరత్న[illegible]షణభూషితాంగం - నూతననీలజీమూతవర్ణం - రాకాసుధాకరపరిపూర్ణద్విజరాజమండల పదమానసుందరస్మేరాననం - పరిమళయుతమృగమద తిలకం - సద్భక్తనికరాశ్రిత సంతానతరుమూల శ్రీమద్గరుడాచలపాలం సంతతంచింతయామి॥

మ॥ ఖరదంష్ట్రాభ్రుకుటీసటీనఖమును గ్రీధ్వానముగ్రరక్తకే । సరయుగ్దీర్ఘతరాంత్రమాలికయు భాస్వన్నేత్రముల్ నైననీ । నరసింహాకృతి చూచినే వెరవపూర్ణకౄరమైనట్టిదు । ర్భరసంసారదవాగ్నికిన్ వెరతునపాదాశ్రయుగ్ జేయవే॥

వ॥ అనిననృసిహ్మాదేవుడానందంబునొందిట్లనియె॥

శా॥ సంతోషించితినీచరిత్రమునకున్ సద్భద్రయాగాగనీ । యంతరా[illegible] చితలాభ మెల్లగనుణాయత్తుండనై యిచ్చెదన్। చింతంజెందకుభక్తకామదు[illegible] నేసిద్ధంబుమలోకాక్యుడన్ । జంతుశ్రేణికినెన్నఁజూచినపునర్జన్మంబులేదర్ప[illegible]

వ॥ అనినవినిసంతోషించి ప్రహ్లాదుండిట్లనియె॥

ద్విపద ॥ శ్రీరమణిలోలశృంగారమాల-కారుణ్యరసపూరకలుషవిదూర - నీరజాసననుతనిరుపమచరిత - నారదమునివంద్యనయగుణసాంద్ర - భక్తవత్సలనిన్నుఁబ్రస్తుతిజేయు - శక్తిచాలదు నాకుశాశ్వతంబుగను- మోక్షమా[illegible] మునిచ్చిముదమునబ్రోవు మీక్షితిసుఖములనేనొల్లసేవ - దేవజగన్నాథదేవేంద్ర వంద్య - పావనగరుడాద్రిపాలశ్రీలోల॥

వ॥ అనిస్తుతియించినప్రీతుండై నృసింహదేవుండిట్లనియె॥

జంపె॥ కోరసం మోక్షపదవి - ఓప్రహ్లాదచేకోర మోక్షపదవి॥

సురటి రాగము.

మంగళాకారభుజంగశయన - నక్రభంగవిహంగతురంగ [illegible] మంగళంమంగళంబు॥ ఇందిరాహృదయార[illegible]ళిందా - [illegible]

సనందాహరే - కుందరదనపూర్ణేందువదన ముచుకుంద పాలముకుందా గో
విందా ॥ ౨ ॥ నిక్కముగానీవేదిక్కని ప్రహ్లాదుడెన్నగా బల్కగ్రక్కు
న్న - రక్కసునిజంపిరయమునబాలునిమక్కువబ్రోచినచక్కనిసామి॥ మం ॥
సురలకుసంతోషకరముగాను నరహరిరూపుధరియించిహర్షమున - ధర్మ
లోవరకీర్తిబరగుసుందరమయినగరుడాద్రిమందిరా కంబుకంధరా ॥ మంగళ
మంగళం॥ నరహరినీకుమంగళంమంగళం॥

శ్లో॥ మంగళంకోసలేంద్రాయమహనీయగుణాత్మనే। చక్రవర్తి
తనూజాయసార్వభౌమాయమంగళం॥

ద్విపద॥ అనియిట్లుశ్రీగరుడాద్రీశుడయిన - ఘననృసింహునిపేరమా
గనీయమును - వరకీర్తిగలనందవరకులోద్భవుడు-గురుతరకుత్సనగోత్రసంభ
వుడు - వనరైనబోడిచర్లవంశశేఖరుడు - హనుమంతరాయనికతివరైన మే
యు - నమవైనలక్ష్మాంబకగ్రసూనుండు - మనముసంతోషమగ్నుడైఘనుల
కానందముగను ప్రహ్లాదచరిత్ర - గానరూపంబుగ గావించెనట్టి - యీకథజదివి
నయీప్సితార్థములు - చేకొను వేట్కతో జెలగివాసినను - జనులకెల్లనుమహా
సంతోషముగను- ఘనమైనముక్తియుకామితార్థంబు-బహుసంపదలనిచ్చిపా
లించునెపుడు - నృహరిశ్రీగరుడాద్రినిలయుండువేట్క॥

ప్రహ్లాదనాటకము.

సంపూర్ణము.